# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక 06, | పేజీలు -12 | మంగళవారం - 04 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

- ★ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో రాజకీయం తగదు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ★టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య
- ★బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శ



హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్-ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని అన్నారు. మిగతా..2లో



# బస్సు నుజ్జునుజ్జు

## నెత్తుటి రహదారిపైనే ఘోర విషాదం

- ఒక్క క్షణం ఏం జరుగుతుందో అర్థం కాలేదు.. కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగింది: బస్సు ప్రమాదంపై కండక్టర్
- చేవెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లోడుతో వెళుతున్న లారీ
- ప్రమాదంలో స్వల్ప గాయాలతో తృటిలో తప్పించుకున్న కండక్టర్
- బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా 72 మంది ప్రయాణికులు

చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదంతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ఘటనలో 17 మంది అక్కడికక్కడే మరణించగా.. పలువురి పరిస్థితి విషమంగా ఉంది. అయితే ప్రమాదానికి అపోజిట్ వెహికల్ అతివేగం కారణమని తెలుస్తున్నప్పటికీ.. స్థానికులు మాత్రం 'అలసత్వం' కూడా ఓ కారణమనే విమర్శలు గుప్పిస్తున్నారు.



రంగారెడ్డి జిల్లా: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై బస్సు కండక్టర్ కన్నీళ్లు పెట్టుకున్నారు. మీర్జాగూడ వద్దకు బస్సు రాగానే ఏం జరుగుతుందో క్షణంపాటు అర్థం కాలేదని, కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆసుపత్రిలో మిగతా..2లో

### మృతుల వివరాలు

1.దస్తగిరి బాబా, డ్రైవర్ 2.తారిబాయ్ (45), దన్నారమ్ తండా 3.కల్పన(45), బోరబండ 4.బచ్చన్ నాగమణి(55)బీ భానూరు 5.ఏమావత్ తాలీబామ్, ధన్నారం తాండ 6.మల్లగండ్ల హనుమంతు, దౌల్తాబాద్ మండలం 7.గుర్రాల అభిత (21) యాలాల్ 8.గోగుల గుణమ్మ,బోరబండ 9.షేక్ ఖాలీద్ హుస్సేన్, తాండూరు 10.తబస్సుమ్ జహాన్, తాండూరు. 11. తనూషా, సాయిప్రియ, నందిని(ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెల్లు) 12. అఖిల(తాండూరు). 13. ఏనుగుల కల్పన 14. నాగమణి, 15. జహంగీర్.

క్షతగాత్రులు వీరే..

వెంకటయ్య, బుచ్చిబాబు-దన్నారమ్ తండా, అబ్దుల్ రజాక్-హైదరాబాద్, వెన్నెలజి, సుజాత, అశోక్, రవి, శ్రీను- తాండూరు, నందిని- తాండూరు, బస్వరాజ్-కోకట్ (కర్ణాటక), ప్రేరణ- వికారాబాద్, సాయి, అక్రమ్-తాండూరు, అస్లామ్-తాండూరు,




### ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కాచెల్లెళ్ల మృతి

బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెలు మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది. తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్‌లో చదువుకుంటున్నారు. ఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో ముగ్గురు సొంతూరుకు వచ్చారు. ఈరోజు తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం కారణంగా మృతి చెందారు. దీంతో, వారి కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమవుతున్నారు. పోస్టుమార్టం అనంతరం తనూష, సాయి ప్రియా, నందిని మృతదేహాలు గ్రామానికి చేరుకున్నాయి,. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు ఈ ప్రమాదంలో పది మంది మహిళలు, ఒక చిన్నారి, ఎనిమిది మంది పురుషులు ఉన్నట్టు తెలుస్తోంది.





### మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
ఈ దుర్ఘటనలో 19 మంది దుర్మరణం
మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం
గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం



## తేమ పేరుతో పత్తి రైతులను దోచుకుంటున్నారు

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కవిత ఆగ్రహం

సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఆపి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు

తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు పత్తి కొనాలని డిమాండ్



హైదరాబాద్: రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో వారిని దారుణంగా మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాల్లో అధికారులు సృష్టిస్తున్న ఇబ్బందుల వల్ల రైతులు గిట్టుబాటు ధర కోల్పోయి, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఆమె జిల్లా కేంద్రంలో పర్యటించారు. మిగతా..2లో



## నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను 'తీవ్రవాది'గా చేసిందా? తేజస్విపై ఒవైసీ ఫైర్

- తనను తీవ్రవాది అన్నారంటూ తేజస్వి యాదవ్‌పై ఒవైసీ ఫైర్
- గడ్డం, టోపీ ఉంటే తీవ్రవాదినవుతానా అని తీవ్రస్థాయిలో ధ్వజం
- తేజస్వి మాట్లాడుతున్నది పాకిస్థాన్ భాష అని ఘాటు విమర్శ

## కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు గురించి కాంగ్రెస్ మీకు చెప్పిందా?

## మీడియాపై సిద్ధరామయ్య అసహనం

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ



కొంతమంది ఏదో చెబుతుంటారు.. పట్టించుకోవద్దన్న సిద్ధరామయ్య

ప్రజల కంటే మీడియా ఎక్కువ ఆసక్తి కనబరుస్తోందని వ్యాఖ్య

## పుతిన్, జిన్‌పింగ్‌లు తెలివైన నేతలు.. వారిద్దరితో ఆటలు వద్దు: ట్రంప్

పుతిన్, జిన్‌పింగ్‌లు బలమైన, తెలివైన నేతలన్న అమెరికా అధ్యక్షుడు వారిద్దరితో వ్యవహరించడం చాలా కష్టమని వ్యాఖ్య



పుతిన్‌తో ఉన్న సంబంధాలతో ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతానని ధీమా

రష్యా, చైనాలతో అణ్వస్త్ర నిరాయుధీకరణపై చర్చించినట్లు వెల్లడి

అగ్రరాజ్యం కూడా అణు పరీక్షలు నిర్వహిస్తుందని స్పష్టీకరణ

## ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాట్లాడటం లేదు

- వరాలు ప్రకటించడానికి ముందు వాటికి సమాధానం చెప్పండి
- మోదీ, అమిత్ షాలకు ప్రియాంక గాంధీ ప్రశ్న
- సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రియాంక గాంధీ
- ప్రధానమంత్రి అనవసర విషయాలు మాట్లాడుతున్నారని విమర్శ



ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే కూటమి వరాలు ప్రకటిస్తోందని, గత ఇరవై ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను ఏఐసీసీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని మిగతా..2లో

# అన్నవరం, పిఠాపురం వంటి క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## కార్తీక మాసం రద్దీ: ఆలయాల్లో భద్రతపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

- ★పవిత్ర కార్తీక మాసం రద్దీపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష
- ★కాకినాడ జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రతపై అధికారులకు ఆదేశాలు
- ★కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ
- ★క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం



అమరావతి: పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో, కాకినాడ జిల్లా పరిధిలోని పుణ్యక్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, మిగతా..2లో



## 'మీ బోధనా శైలి అద్భుతం'.. పాతపట్నం టీచర్‌ను మెచ్చుకున్న నారా లోకేశ్

- పాతపట్నం మోడల్ స్కూల్ టీచర్‌ను అభినందించిన మంత్రి నారా లోకేశ్
- బోటనీ టీచర్ బల్లెడ అప్పలరాజుపై ట్విట్టర్‌లో ప్రశంసలు
- కళాత్మకంగా, విజ్ఞానవంతంగా బయాలజీ ల్యాబ్‌ను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు
- సైన్స్, నైతిక విలువలతో ల్యాబ్‌కు కొత్త రూపు
- గ్రామీణ విద్యకు అప్పలరాజు మాస్టారు స్ఫూర్తిదాయకం అన్న లోకేశ్

## ఆఫ్ఘన్ లో తెల్లవారుజామున పెను భూకంపం.. నిద్రలోనే పోయిన ప్రాణాలు..



పది మందికి పైగా మృతి..
260 మందికి పైగా గాయాలు
పెను బీభత్సం సృష్టించిన భూకంపం.. కూలిన ఇళ్ల కింద చిక్కుకున్న జనం

# నెత్తుటి రహదారిపైనే ఘోర విషాదం

పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న కండక్టర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియాతో మాట్లాడుతూ, బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా మొత్తం 72 మంది ప్రయాణికులు ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి 163పై మీర్జాగూడ వద్ద ఈ రోజు ఉదయం తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ధాటికి బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దాని కింద కూరుకుపోయారు. ఈ దుర్ఘటనలో వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్‌కు చెందిన బండప్ప, లక్ష్మీ దంపతులు మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల అనాథలయ్యారు. తల్లిదండ్రుల మరణంతో ఆ చిన్నారులు కన్నీరుమున్నీరుగా విలపిస్తుండటంతో అక్కడున్న వారి హృదయాలు బరువెక్కాయి.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన మార్గాల్లో హైదరాబాద్- బీజాపూర్ ఎన్‌హెచ్-163 రహదారి ఒకటి. వాణిజ్య, వ్యవసాయ, ప్రయాణ అవసరాలకు కీలకంగా ఉపయోగపడుతోంది. అయితే చాలా ఏళ్లుగా ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారింది కూడా. తాజాగా వేగంగా దూసుకొచ్చిన కంకర టిప్పర్ బస్సును ఢీ కొట్టి బోల్తాపడి ప్రమాదం జరిగినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇరుకు రోడ్డులో ఆ టిప్పర్ స్పీడ్ కంట్రోల్ కాకనే ఈ ఘోరం జరిగినట్లు స్పష్టమవుతోంది. దీంతో.. రహదారి విస్తరణ జరగకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని స్థానికులు అంటున్నారు. నిరుడు.. ఇదే సమయంలో ఈ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. డిసెంబర్‌లో ఆలూరు వద్ద లారీ అదుపు తప్పి కూరగాయలు అమ్ముకునేవాళ్లపై దూసుకెళ్లడంతో ఆరుగురు మరణించారు. ఆ సమయంలో స్థానికులు రోడ్డుపై భైఠాయించి.. రహదారి విస్తరణను డిమాండ్ చేశారు. అంతకు ముందు.. సెప్టెంబర్‌లో ఒకే రోజు జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మరణించారు. ఈ ఏడాది జూన్‌లో కేజీఆర్ గార్డెన్ సమీపంలో ఓ భారీ గుంతలో వాహనం బోల్తా పడి ఇద్దరు మరణించారు.

### ప్రమాదాలకు కారణాలివే..

ఇరుకైన రహదారి: రెండు వైపులా వాణిజ్య కార్యకలాపాలు, కూరగాయల మార్కెట్లు ఉండటంతో వాహనాల రాకపోకలు కష్టతరంగా మారాయి.

### రోడ్డు విస్తరణ జాప్యం:

ఎన్‌హెచ్-163గా గుర్తింపు వచ్చినప్పటికీ, 46 కిలోమీటర్ల విస్తరణ పనులు ఇంకా పూర్తికాలేదు. గుంతలు, మలుపులు: వర్షాకాలంలో నీరు నిలిచే గుంతలు, అజాగ్రత్త మలుపులు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సిగ్నలింగ్ లోపం: ట్రాఫిక్ నియంత్రణ, స్పీడ్ బ్రేకర్లు, జాగ్రత్త సూచనలు లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి.

### మొదలైన రెండు రోజులకే..

ఎన్‌హెచ్-163 ఇరుకు రోడ్డు వల్ల మొయినాబాద్ నుంచి చేవెళ్ల వరకు నిత్యం ప్రమాదాలు జరుగుతూ, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో.. పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు సుమారు 46 కి.మీ మేర నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ కోసం గత ప్రభుత్వ హయాంలో రూ. 920 కోట్లు మంజూరయ్యాయి. ఈలోపు రోడ్డు విస్తరణలో చెట్లకు నష్టం కలుగుతుందని పేర్కొంటూ పర్యావరణ ప్రేమికులు అడ్డుపడ్డారు. కొన్ని గ్రామాల పెద్దలతో కలిసి జాతీయ పర్యావరణ ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. అయితే..

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం ప్రకటించింది. ఈ వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బాధితుల కుటుంబ సభ్యులకు ఇప్పటికే సమాచారం అందించినట్లు చెప్పారు. మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు సకాలంలో అప్పగించేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని ఆయన వివరించారు. ప్రభుత్వం అన్ని విధాలా బాధితులకు సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

## చేవెళ్ల ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..
## మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన

ఢిల్లీ: రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సు, కంకర లారీ ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘోర దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందిస్తామని వెల్లడించారు. ప్రమాద వార్త తెలియగానే స్థానిక అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

**PUBLIC NOTICE**

The public is hereby informed that the property situated at Survey No. 215, admeasuring 13,658 Sq. Yards (11,418 Sq. Mts.), located at Boduppal Village, Medipally Mandal, Medchal-Malkajgiri District, Telangana State, bounded by North: Land of Devadanam Naidu South: 30' wide road East: neighbour's house West: Land of Telangana Foods, is subject to serious civil and criminal disputes. The said property was covered under an Agreement of Sale dated 14.12.2020 executed between Sri Kunchala Kondaiah, Sri Tanniru Hari Babu, Smt Katapally Vasudha, Sri Jammula Janga Reddy, Sri Bathula Raju, and Sri Ramidi Vijandhar Reddy (vendors) and M/s. Krithika Infra Developers, represented by Mr. D. Srikanth (S/o D. Gopal) (purchaser). The said transaction remains incomplete and disputed and is bound by pending civil and criminal proceedings concerning title and ownership.

Any person, firm, or entity proposing to purchase, mortgage, lease, develop, or otherwise deal with the said property is cautioned that any such transaction shall be at their sole risk and responsibility and subject to the outcome of legal proceedings. This notice is issued without prejudice to all legal rights and remedies.

Sd/- **BLACK & WHITE CHAMBERS**
**CIGUMAL SURYAKANTH (B.COM LL.B)**
**TS/1644/2024**
Office at: 204, 2nd Floor, Trident Infra Arcade, Gaffar Khan Colony, Banjara Hills Road No.10, Hyderabad - 500034

# టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

మొదటి పేజీ తరువాయి

ఈ పనులపై రాజకీయం చేయవద్దని కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు పనుల అంచనా విలువ రూ. 1,986 కోట్లు అని, రెండు దశాబ్దాల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లలో 10 కిలోమీటర్ల టన్నెల్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పెద్దగా కమీషన్లు రావని ఈ టన్నెల్‌ను పక్కన పెట్టారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ అప్పుడు చూస్తూ ఊరుకున్నారని ఆరోపించారు. రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీరు అందేదని చెప్పారు. కృష్ణానది మీద చెప్పుకోవడానికి అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు కాంట్రాక్టర్లకు రూ. 1.86 లక్షల కోట్లు చెల్లించారని, ఆ మొత్తంలో కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రాజెక్టులు నిర్మిస్తే, కేసీఆర్ మాత్రం ఏమీ నిర్మించలేకపోయారని మండిపడ్డారు.

# తేమ పేరుతో పత్తి రైతులను దోచుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తేమ సాకుతో సీసీఐ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. దీంతో దిక్కులేక రైతులు తమ పంటను ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు. ఈ ప్రాంతంలో బీజేపీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది" అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఆపి, తక్షణమే రైతుల సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని గిట్టుబాటు ధరకు సీసీఐ కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అంతకుముందు ఆదిలాబాద్‌కు చేరుకున్న కవితకు తెలంగాణ జాగృతి నాయకులు, ఆదివాసీలు గుస్సాడీ నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రైతులు, ఆదివాసీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## అన్నవరం, పిఠాపురం వంటి క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి

సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలకు కార్తీక మాసంలో భక్తులు భారీ సంఖ్యలో వస్తారని, ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆలయాల జాబితాను కూడా సిద్ధం చేసి, వాటి వద్ద రద్దీని పర్యవేక్షించాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తర్వాత రోజుల్లో రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేసుకోవాలన్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భారీగా ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. "భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి. ఆలయ పరిసరాలు, క్యూ లైన్ల వద్ద సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఉండాలి. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుధ్యాన్ని కాపాడాలి. రద్దీకి తగినట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. ఆలయాల సమీపంలోని జాతీయ రహదారులపై ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ ప్రమాదాలు జరగకుండా చూడాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలి" అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పరిశోధనలే దేశ భవిష్యత్తు..
# లక్ష కోట్ల నిధిని ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు భారీ ప్రోత్సాహం అందిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ఎస్టిక్) 2025'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ. లక్ష కోట్ల 'పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల పథకం' నిధిని కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... తొలుత భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయం గురించి ప్రస్తావించారు. వారి అద్భుత ప్రదర్శనకు దేశం గర్విస్తోందని, యావత్ జట్టుకు తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే, నిన్న ఇస్రో ప్రయోగించిన జీశాట్-7ఆర్ కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలను అభినందించారు. దేశంలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించేందుకే రూ. లక్ష కోట్ల ఆర్‌డీఐ ఫండ్‌ను ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్'కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఇప్పటికే ఆర్థిక నియమాలు, సేకరణ విధానాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ దార్శనికత వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రతిభ ఉన్నప్పటికీ మన శాస్త్రవేత్తలకు సరైన సౌకర్యాలు లేవని, కానీ మోదీ నాయకత్వంలో ఇప్పుడు వికసిత్ భారత్ దిశగా పయనిస్తున్నామని చెప్పారు. స్టార్టప్‌లు, గగన్‌యాన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధించిన ప్రగతితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ 'ఎస్టిక్ 2025' సదస్సులో విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు, నోబెల్ గ్రహీతలు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత సహా 11 కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. యువ ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి, వారి ఆలోచనలకు సరైన వేదికను అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.

## లండన్ లో 'ఆక్టోపస్ ఎనర్జీ' ప్రతినిధులతో
## సీఎం చంద్రబాబు కీలక సమావేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయన లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరా సంస్థ అయిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్జార్డ్ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఈ సంస్థను సీఎం ఆహ్వానించారు. ముఖ్యంగా అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో కలిసి పనిచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధనానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లక్ష్యాలను ఆయన వారికి వివరించారు. రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులను కోరారు.

## కప్పు గెలిచిన అమ్మాయిలకు డైమండ్ నెక్లెస్‌లు.. వ్యాపారి గిఫ్ట్

ఢిల్లీ: సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మహిళల వన్డే ప్రపంచకప్ లో తొలిసారి జగజ్జేతగా నిలిచిన టీమ్‌ఇండియాపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ క్రమంలోనే కోట్లాది మంది భారతీయులు గర్వపడేలా చేసిన అమ్మాయిల జట్టుకు ప్రత్యేక కానుకలు ప్రకటించారు సూరత్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజ్యసభ ఎంపీ గోవింద్ ధోలాకియా . వారికి వజ్రాల ఆభరణాలతో పాటు సోలార్ ప్యానెళ్లను బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆదివారం ఫైనల్ మ్యాచ్‌కు ముందు గోవింద్ ధోలాకియా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాకు లేఖ పంపారు. "ప్రపంచకప్ టోర్నీలో ఇప్పటివరకు భారత మహిళా జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. ఒకవేళ మన అమ్మాయిలు ఫైనల్ గెలిచి కప్పు సాధిస్తే.. జట్టులో సభ్యులందరికీ వజ్రాల ఆభరణాలను కానుకగా ఇవ్వాలనుకుంటున్నా. దీంతో పాటు వారందరి ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నా. మహిళల క్రికెట్‌లో మన దేశానికి కొత్త వెలుగులు అద్దిన వారి జీవితాలు నిరంతరం వెలుగులీనాలని నా ఆకాంక్ష" అని ధోలాకియా తన లేఖలో పేర్కొన్నారు.

వన్డే ప్రపంచ కప్ విజేతకు బీసీసీఐ రూ.51 కోట్ల నజరానా

ఇప్పుడు భారత మహిళా జట్టు విజేతగా నిలవడంతో గోవింద్ ధోలాకియా తన హామీని నిలబెట్టుకున్నారు. త్వరలోనే వారందరికీ తన తరపున వజ్రాల ఆభరణాలు, సోలార్ ప్యానెళ్లను అందిస్తానని సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు. శ్రీ రామకృష్ణ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడైన ధోలాకియా గతంలోనూ పలుమార్లు ఇలా అరుదైన కానుకలు ఇచ్చి వార్తల్లో నిలిచారు.

## ఆఫ్ఘన్ లో తెల్లవారుజామున పెను భూకంపం..
# నిద్రలోనే పోయిన ప్రాణాలు..

ఆఫ్ఘనిస్థాన్: ఆఫ్ఘనిస్థాన్ ను పెను భూకంపం వణికించింది. సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. మజార్ ఏ షరీఫ్ నగరంతో పాటు చుట్టుపక్కల బీభత్సం సృష్టించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3 పాయింట్లుగా నమోదైంది. భూకంపం ధాటికి పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఇప్పటి వరకు పదిమందికి పైగా మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 260 మందికి పైగా గాయపడ్డారని వివరించారు. కూలిన ఇళ్ల శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకుని ఉంటారని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. భూకంపానికి సంబంధించిన పలు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## 'మీ బోధనా శైలి అద్భుతం'..
## పాతపట్నం టీచర్‌ను మెచ్చుకున్న నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై ప్రశంసల వర్షం కురిపించారు. వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థులను ఆకట్టుకుంటున్న శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్ బోటనీ టీచర్ బల్లెడ అప్పలరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇందుకు సంబంధించిన 27 సెకన్ల వీడియోను లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.

ల్యాబ్‌ను అద్భుతంగా మార్చిన టీచర్

పాతపట్నం మోడల్ స్కూల్‌లో బోటనీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అప్పలరాజు, తోటి సిబ్బంది సహకారంతో పాఠశాలలోని బయాలజీ ల్యాబ్‌ను కళాత్మకంగా, విజ్ఞానదాయకంగా తీర్చిదిద్దారు. కేవలం ప్రయోగ పరికరాలకే పరిమితం చేయకుండా, మానవ అవయవాలు, మొక్కల భాగాలు, నైతిక విలువలు, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన చేతిరాత పోస్టర్లు, రంగురంగుల చిత్రాలతో ల్యాబ్‌కు కొత్త రూపునిచ్చారు. విద్యార్థులు మైక్రోస్కోప్‌లతో ప్రయోగాలు చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో ఆకట్టుకున్నాయి. పరిమిత వనరులున్న గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ఎలా ఆసక్తికరంగా మార్చవచ్చో అప్పలరాజు ఆచరణలో చూపిస్తున్నారు.

టీచర్‌ను అభినందిస్తూ లోకేశ్ ట్వీట్

ఈ స్ఫూర్తిదాయకమైన ప్రయత్నాన్ని చూసి ముగ్ధుడైన నారా లోకేశ్, అప్పలరాజు మాస్టారిని అభినందిస్తూ ట్వీట్ చేశారు. "బల్లెడ అప్పలరాజు మాస్టారు, మీ కళాత్మక బోధనా శైలి చూడ ముచ్చటగా ఉంది. ఏపీ మోడల్ స్కూల్ పాతపట్నంలో బోటనీ సబ్జెక్టు బోధిస్తూనే.. సహ ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో ల్యాబ్‌ను ఆకర్షణీయంగా, విజ్ఞానవంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది. సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్‌ను ఆర్టిస్టిక్‌గా రూపొందించి, నిర్వహిస్తున్న తీరు అభినందనీయం" అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, అప్పలరాజు వంటి ఉపాధ్యాయుల కృషి పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య విద్యా అంతరాలను తగ్గించడానికి దోహదపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## పుతిన్, జిన్‌పింగ్‌లు తెలివైన నేతలు..
# వారిద్దరితో ఆటలు వద్దు: ట్రంప్

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లపై ప్రశంసలు కురిపించారు. వారిద్దరూ బలమైన, తెలివైన నేతలని, వారిని తక్కువ అంచనా వేయకూడదని అన్నారు. అమెరికన్ మీడియా సంస్థ సీబీఎస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "వ్లాదిమిర్ పుతిన్, షీ జిన్‌పింగ్‌లలో ఎవరితో వ్యవహరించడం కష్టం?" అని అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ.. వారిద్దరూ చాలా కఠినమైన, స్మార్ట్ లీడర్స్ అని అభివర్ణించారు. "చూడండి, వారిద్దరూ చాలా బలమైన నాయకులు. వారితో ఆటలాడకూడదు. వాళ్లను చాలా సీరియస్‌గా తీసుకోవాలి. వాళ్లు 'ఓహ్, ఈ రోజు ఎంత అందంగా ఉంది? సూర్యుడు ఎంత ప్రకాశవంతంగా ఉన్నాడు?' అని మాట్లాడే రకం కాదు. వాళ్లు చాలా సీరియస్ వ్యక్తులు, కఠినమైన, తెలివైన నాయకులు" అని ట్రంప్ చెప్పినట్లు ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది. ఇదే ఇంటర్వ్యూలో తాను ఎనిమిది యుద్ధాలను ఆపగలిగానని ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. కేవలం ఉక్రెయిన్ వివాదాన్ని మాత్రమే తాను ఆపలేకపోయానని, అయితే అదీ కూడా త్వరలోనే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. "అధ్యక్షుడు పుతిన్‌తో నాకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం చాలా సులభమని నేను భావించాను. ఒక దేశంగా అమెరికాకు మళ్లీ గౌరవం లభించింది. వాణిజ్యం ద్వారా కూడా నేను యుద్ధాలను ఆపగలిగాను" అని ఆయన తెలిపారు. రష్యా, చైనా దేశాధినేతలతో అణ్వాస్త్ర నిరాయుధీకరణ అంశంపై తాను చర్చించినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ రెండు దేశాల వద్ద భారీగా అణ్వాయుధాలు ఉన్నాయని ఆయన అంగీకరించారు. "అణ్వాస్త్ర నిరాయుధీకరణ కోసం మనం ఏదైనా చేయాలని నేను నమ్ముతున్నాను. ఈ విషయంపై నేను పుతిన్, జిన్‌పింగ్ ఇద్దరితోనూ చర్చించాను" అని స్పష్టం చేశారు. అమెరికా అణు పరీక్షలు నిర్వహించాలన్న తన ప్రణాళికను ట్రంప్ ధ్రువీకరించారు. "అవి ఎలా పనిచేస్తాయో మనం చూడాలి. రష్యా పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించింది, ఉత్తర కొరియా నిరంతరం పరీక్షలు చేస్తోంది. పరీక్షలు చేయని ఏకైక దేశం మనమే" అని ఆయన అన్నారు. మాస్కో అణ్వాయుధాలను కాకుండా, వాటిని ప్రయోగించే వ్యవస్థలను పరీక్షిస్తోందని రిపోర్టర్ గుర్తు చేయగా.. రష్యా, చైనా రెండూ రహస్యంగా అలాంటి పరీక్షలు చేస్తున్నాయని, కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడం లేదని ట్రంప్ ఆరోపించారు.

## కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు గురించి కాంగ్రెస్ మీకు చెప్పిందా?
# మీడియాపై సిద్ధరామయ్య అసహనం

కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు గురించి పార్టీ అధిష్ఠానం మీకు చెప్పిందా? అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియాపై అసహనం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ముఖ్యమంత్రి మార్పు అంశంపై కర్ణాటకలో చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధులు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఇలాంటి విషయాలపై కొందరు ఎప్పుడూ ఏదో ఒకటి చెబుతుంటారని, వారి మాటలను పట్టించు కోవాల్సిన అవసరం లేదని సిద్ధరామయ్య మీడియా ప్రతినిధులతో అన్నారు. ఈ విషయంలో ప్రజల కంటే ఎక్కువగా మీడియా ఆసక్తి చూపుతోందని విమర్శించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ముఖ్య నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఈ విషయంపై ఏదైనా చెప్పినప్పుడే దాని గురించి మాట్లాడాలని సూచించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చిస్తా మని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి మార్పు గురించి సిద్ధరామయ్య, డీ.కె. శివకుమా ర్‌లువేర్వేరుగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరపనున్నట్లు ప్రచారం జరుగుతోంది. నవంబర్ 11న డీ.కె.శివకుమార్ ఢిల్లీలో పర్యటించనుండగా,15వ తేదీన సిద్ధరామయ్య కాంగ్రెస్ నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.

## నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను 'తీవ్రవాది'గా చేసిందా? తేజస్విపై ఒవైసీ ఫైర్

హైదరాబాద్: బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న కొద్దీ, రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరుకుంటోంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తనను "ఎక్స్ ట్రీమిస్ట్ (అతివాది)" అని సంబోధించారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కిషన్‌గంజ్‌లో జరిగిన ఓ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తేజస్విపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఇంటర్వ్యూలో, ఒవైసీతో పొత్తు ఎందుకు పెట్టుకోలేదని తేజస్విని అడగ్గా.. "ఒవైసీ ఒక అతివాది, ఛాందసవాది... తీవ్రవాది" అని సమాధానమిచ్చారని అసదుద్దీన్ ఆరోపించారు. "నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను తీవ్రవాదిగా చేసిందా? నేను నా మతాన్ని గర్వంగా పాటిస్తున్నందుకే నన్ను ఇలా అంటారా? మీ తండ్రి (లాలూ ప్రసాద్ యాదవ్)కి భయపడని వాడిని, లొంగని వాడిని చూసి మీకు ఇంత ద్వేషమా?" అని ఒవైసీ ప్రశ్నించారు. తేజస్వి యాదవ్ పాకిస్థాన్ భాష మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఒవైసీ ప్రసంగం, తేజస్వి వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను ఎంఐఎం పార్టీ 'ఎక్స్'లో పంచుకుంది. 2025 బీహార్ ఎన్నికల కోసం మహాఘట్‌బంధన్‌తో సీట్ల సర్దుబాటుకు ఎంఐఎం ప్రయత్నించింది. దాదాపు ఆరు స్థానాలు ఆశించినప్పటికీ, ఆర్జేడీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఒవైసీ, తేజస్విపై విమర్శల దాడి పెంచారు. రాష్ట్రంలోని 243 స్థానాల్లో 100 స్థానాల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, అవసరమైతే భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి 'థర్డ్ ఫ్రంట్' ఏర్పాటు చేస్తామని ఒవైసీ ప్రకటించారు. 2020 ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సీమాంచల్ ప్రాంతంలో 5 స్థానాలు గెలుచుకుంది. అయితే, గెలిచిన ఐదుగురిలో నలుగురు ఎమ్మెల్యేలు తర్వాత ఆర్జేడీలో చేరారు. బీహార్ జనాభాలో 17.7 శాతం ఉన్న ముస్లింలకు సరైన రాజకీయ నాయకత్వం లేదని, ఆ లోటును తాము భర్తీ చేస్తామని ఒవైసీ చెబుతున్నారు. ఆర్జేడీకి సాంప్రదాయంగా ఉన్న 'ముస్లిం-యాదవ్ ' ఓటు బ్యాంకును చీల్చడమే లక్ష్యంగా ఒవైసీ పావులు కదుపుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు ఎన్డీయే, మహాఘట్‌బంధన్ కూటములకు ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

## ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాట్లాడటం లేదు

ప్రధానమంత్రి అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని విమర్శించారు. బీహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. దేశాన్ని, బీహార్‌ను అవమానించారని ప్రతిపక్ష నాయకులపై ప్రధాని ముద్ర వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేయాలని ఎద్దేవా చేశారు. అభివృద్ధి గురించి మాట్లాడకుండా దేశాన్ని, బీహార్‌ను అవమానిస్తున్నారని విమర్శలు చేయడమేమిటని అన్నారు. ఎన్నికలు ఉన్నాయనే కారణంతో వరాలు ప్రకటించడం కంటే ముందు ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీహార్ ప్రభుత్వాన్ని నితీశ్ కుమార్ నడపడం లేదని, ప్రధానమంత్రి, ఇతర వ్యక్తులు ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రిస్తున్నారని అన్నారు. ప్రజల ఓటు హక్కును లాక్కునేందుకు చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళుతోందని, వారికి ఉపాధి అవసరమని అన్నారు.

## చేవెళ్ల మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరగటం దురదృష్టకరం-రాజేంద్ర నగర్ ఎమ్మెల్యేటి. ప్రకాష్ గౌడ్

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

**21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరం**

**వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్ లారీ ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 21 మంది చనిపోవడం అత్యంత బాధాకరమని ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## 229వ నేత్రదానం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ).మరణం తర్వాత కూడా కంటిచూపు బతికే ఉంటుంది. జి. ఎడవెల్లి గ్రామం, కనగల్ మండలం కు చెందిన కనగల్ మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి నాన్న, "కానుగు రాములు " పరమపదించారు.సిపిఎం పార్టీ నల్గొండ దండేపల్లి సత్తయ్య ఇచ్చిన సమాచారంతో వీరి కుటుంబ సభ్యులు కుమారులు వెంకన్న, అంజయ్య, లింగస్వామి, కుమార్తె సైదమ్మ, కోడళ్ళు బుజ్జమ్మ, లక్ష్మమ్మ, నాగమ్మ, మంగమ్మ, మనమల్లు పరశురాం, ప్రసాద్, స్వామి లను సంప్రదించగా వీరి అంగీకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి ఆధ్వర్యంలో, టెక్నీషియన్ బచ్చలకూర జాని చే నేత్రదానం ద్వారా కార్నియా అను కంటిపొరలను సేకరించడం జరిగినది.ఈ నేత్రదాత, మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడమైనది. మనలో చాలామందికి మరణానంతర నేత్రదానంపై అవగాహన ఉన్నదని, కానీ ఐ డొనేషన్ సెంటర్ అనేది నల్గొండ పట్టణంలో ఉన్నదనే విషయం తెలియదని అందుకే నేత్రదానాల సంఖ్య తక్కువగా ఉన్నదని, కానీ స్వర్గస్తులైన వారి వివరాలు తెలవగానే వారి కుటుంబ సభ్యులను సంప్రదించగా నేత్రదానానికి అంగీకరిస్తున్నారు అని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు. మరణానంతర నేత్రదానం గురించి మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ వద్ద సంప్రదించాలని చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.

## గాలి శివ కుమార్ రాణి నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సేవకుడు మేకల నాగన్న యాదవ్



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామ వాస్తవ్యులు గాలి వీరేష్ వరలక్ష్మి దంపతుల కుమారుడి పెళ్లి వేడుకలు పాల్గొన్న మేకల నాగన్న యాదవ్ రాజోలు గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన తన వంతు పాత్ర పోషిస్తూ పలు కార్యక్రమాలను ముందుకు దూసుకు వెళ్తున్న రాజోలు గ్రామ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులు వారి కష్ట సుఖాలలో తన వంతు సాయం అందిస్తానని అన్ని విధాల వారు రాజోలుని అభివృద్ధి చేస్తానని తన సొంత డబ్బులతో పలు గ్రామ అభివృద్ధికై కృషి చేశానని ఇంకెన్నో మంచి మంచి పనులు చేయాలని మేకల నాగన్న యాదవ్ అన్నారు గాలి శివ కుమార్ రాణి నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సేవకుడు ప్రజల నాయకుడు మేకల నాగన్న యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని వారిని ఆశీర్వదించి దీవించారు ఈ కార్యక్రమంలో వారి పడాల మల్లయ్య బొడ్డు భాస్కర్ బొడ్డు జానీ వెంకటేష్ సతీష్ గోపి రామ్మూర్తి చెవుల వెంకన్న తదితరులు పాల్గొని ఆశీర్వదించారు

## బీసీ రాజ్యాధికార సమితి మద్దతు

నవీన్ యాదవ్ని భారీ మెజారిటీతో గెలిపించాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ కోరాడు




హైదరాబాద్, సోమాజిగూడ నవంబర్ 3 : (లోకల్ గైడ్ ప్రతినిధి) సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నవీన్ యాదవ్ వైపే అన్ని సర్వేలు చెప్తున్నాయని ఆయన అన్నారు ,ఇప్పటికైనా బీసీ వర్గం అంతా ఏకమై అన్ని వర్గాల ప్రజలు నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.నవీన్ యాదవ్ పై ఓర్వలేకనే బిజెపి బిజెపి టిఆర్ఎస్ పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, నవీన్ యాదవ్ ని రౌడీగా చిత్రీకరించడమే హాస్యాస్పదమని,ఈ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. మజ్లీస్ ఉన్న జనాభాలో ఎక్కువ శాతం మంది నవీన్ వైఫ్ ముగ్గు చూపుతున్నారని ఆయన తెలియజేశారు.ఎంఐఎం పార్టీ వాళ్లు నవీన్ గురించి ప్రచారం చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు .అజారుద్దీన్ మంత్రి అవడం జూబ్లీహిల్స్ ప్రజల అదృష్టమని, అభివృద్ధి చెందడానికి 100% దోహదపడతారని ఆయన అన్నారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూర్య నాయక్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపుకి లంబాడీలంతా కృషి చేయాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాతీయ సంఘం నేత దళిత నేత దళితులంతా ఏకమై భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఆయన కోరారు . ఈ బి సి సంఘం నేత గంట సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ, మల్లికార్జున్ కర్కే, రేవంత్ రెడ్డి కృషి చేశారని ఆయన తెలిపారు.6 గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన తెలిపారు.ఈ




సమావేశంలో బీసీ సంఘం నేత పద్మావతి, ముఖేష్, సరస్వతి, రవి యాదవ్ ,హరీష్ ,మహేశ్వర్, సూర్య నాయక్ వాళ్ళందరూ మాట్లాడుతూ నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఆయన బీసీ బిడ్డ కాబట్టి అందరు ఐక్యంగా హస్తం గుర్తుకే ఓటు వేయాలని వారు కోరారు.కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈ బీసీ నాయకులు గంట సత్యనారాయణ, సామాజికవేత్త గొల్లపల్లి దయానంద్, హక్కుల జాతి నాయకులు సూర్య నాయక్ ,బిసి రాజ్యాధికార సమితి హైదరాబాద్ అధ్యక్షులు బండారి పద్మావతి ,ముఖ్య కార్యదర్శి కోశాల సరస్వతి, జాతీయ కోఆర్డినేటర్ విశ్వం ,రాష్ట్ర కార్యదర్శి కోటపాక వీర కుమారస్వామి యాదవ్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు, హైదరాబాద్ ముఖ్య నాయకులు శ్రీలత, శ్రీలత, దుర్గేష్ ,అశోక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సన్న బియ్యం కావు.. నూకలే ఉన్నాయ్!

- అద్వాన బియ్యంతో విద్యార్థుల అవస్థలు.
- నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు.
- సన్న బియ్యం పేరుతో విద్యార్థులకు తీరని అన్యాయం.
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సన్న బియ్యం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వీర్యం అవుతుంది.పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజన బియ్యం పూర్తిగా నూకలు, రవ్వతో దర్శనమిస్తున్నాయి. అద్వాన బియ్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వండిన బియ్యం గట్టిగా, రుచిలేకుండా ఉండటంతో పలువురు విద్యార్థులు ఆహారం తినకుండా మిగిలిపోతున్నారని వంట సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సరఫరా అవుతున్న బియ్యం తక్కువ నాణ్యతతో ఉండటమే కారణమనీ ప్రతీ నెల ఇదే మాదిరిగా బియ్యం పంపిణీ చేస్తున్నారు.దీంతో వండిన తర్వాత ముద్దగా కాకుండా గట్టిగా మారిపోతుందని వారు తెలిపారు. బియ్యం నాణ్యతను పరిశీలించి, మెరుగైన రకం బియ్యాన్ని అందించాలని వంట మనుషులు,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంబంధిత అధికారులు గమనించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరారు.



### ఇరుకు గదితో ఇబ్బందులు.

పెద్దేముల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు సంబంధించిన వంటగది ఇరుక్కుగా ఉండడంతో నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వంట సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఇరుకు గదితో కాలం వెలదిస్తున్నామని వాపోయారు.కనీసం వంట సామాగ్రి పెట్టుకుందామన్న సరిపడా స్థలం లేకపోవడంతో కొంత భాగం సామాగ్రిని బయటనే పెట్టాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా వర్షం పడినప్పుడల్లా విశాలమైన వంటగది లేకపోవడంతో వర్షపు నీరు మొత్తం వంట చేసే స్థలానికి చేరడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.

**నూతన వంటగది నిర్మించాలి.విశాలమైన వంటగది లేక ఇరుకు గదితో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నము.**



వంట సామాగ్రిని పెట్టుకోవడానికి కూడా స్థలం లేదు. వర్షం పడినప్పుడల్లా ప్రస్తుతం ఉన్న గదిలోకి నీరు చేరి కురగాయలు, పప్పు,చింతపండు తదితర సామాగ్రి తడిసి ముద్దఔతున్నాయి. అధికారులు స్పందించి విశాలమైన నూతన వంట గదిని నిర్మించాలి.వంట సిబ్బంది లక్ష్మీ.

## బీసీలకు 42% విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుకై తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాలీ



(లోకల్ గైడ్ మహబూబాబాద్) జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ బీసీ ఎస్ సి,ఎస్ టీ, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు,గౌడ సంఘాల సమన్వయ చైర్మన్ బాలరాజు గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో 42% రిజర్వేషన్ అమలు చేయాలని విజ్ఞాపన పత్రం ఇవ్వాడం జరిగింది,ఈ విజ్ఞపన పత్రం లో రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ మూడు మరియు నాలుగు ద్వారా మార్చి 2025 లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి,రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాము, రాబోయే శితకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము,42% రిజర్వేషన్లో ఉప పవర్గీకరణ చేయాలని, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి, కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలానే ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్యా ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం 40 కోట్లు ఖర్చు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము,రాష్ట్రంలో అన్ని నామినేట్ పోస్టులు, కమిషన్లు,బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్ సి, ఎస్ టీ, కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మీనివాస్ మహారాజ్ ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు, బత్తుల కృష్ణ యాదవ్ యాదవ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, లింగాల వీరభద్రం గౌడ్ మోకు దెబ్బ జిల్లా అధికార ప్రతినిధి, మంగళంపల్లి రాజు మాదిగ జాగృతి జిల్లా అధ్యక్షులు, రేపల్లె నరేష్ కుమార్, రజాక సంఘం జిల్లా నాయకులు, కొడుపుకంటి శ్రీధర్ రజాక బహుజన రాజాధికార సమితి జిల్లా ఇన్చార్జి, దండం వెంకన్న, మాల కుల సంఘం జిల్లా నాయకులు బొల్లం వెంకటేష్ ఎస్సీ సెల్ యువజన నాయకులు, కారపాటి శ్రీనివాస్ మహబూబాద్ కార్మిక సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చందానగర్ రాజీవ్ నగర్‌లో గండమ్మ తల్లి దేవాలయంలో

-ఘనంగా గర్భాలయ గోపురం, కలశ ప్రతిష్ఠలో

-పాల్గొన్న..కార్పొరేటర్లు, మిరియాల రాఘవరావు, ప్రీతం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ రాజీవ్ నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ గండమ్మ తల్లి దేవాలయంలో నూతనంగా నిర్మించిన గర్భాలయ గోపురం, కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి.



ఆలయ కమిటీ చైర్మన్ మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మిరియాల ప్రీతం, యామిని దంపతులు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోమాలు, పూర్ణకుంభాభిషేకం నిర్వహించగా, అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు, కాలనీవాసులు పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మిరియాల రాఘవరావు మాట్లాడుతూ..అమ్మవారు మహాశక్తి స్వరూపిణి, భక్తుల మొక్కులు తీర్చే దైవం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నగర్ లో బిఆర్ఎస్ ఆటో యూనియన్ పదవి కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సతీష్..



హైదరాబాద్ నవంబర్ 3 :( లోకల్ గైడ్ ప్రతినిధి)పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నవీన్ యాదవ్ నాయి బ్రాహ్మణుల ఏర్పాటుచేసిన మీటింగ్ లో వెంట్రుకలను ఎలా అయితే కత్తిరిస్తారో బిఆర్ఎస్ పార్టీ దుర్మార్గులు చేస్తున్నా దృశ్యప్రచారాలను కూడా అలాగే కత్తిరించాలి..రహమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఎమ్మెల్యే వేముల వీరేశం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ .. కర్ణాటక చిక్కుబళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ . కార్పొరేటర్ సీఎన్ రెడ్డి .. భవాని శంకర్ స్థానిక నాయకులు తదితరులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడుతూ.. ప్రజలతో మోసపూరిత రాజకీయాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను ఈ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శకతతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు అవసరమని ఆయన పేర్కొన్నారు..అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు..



## కార్తీక మాసం రెండో సోమవారం, భక్తులతో కిటకిటలాడిన దేవస్థానం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా తెల్లవారుజాము నుంచే దేవస్థానం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా చార్మినార్ ఏసీపీ కృష్ణారావు, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, రెవెన్యూ అధికారులు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి తదితరులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు.భక్తులు పంచామృతాభిషేకా లు చేసి, నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి కుంకుమార్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద, సంగమేశ్వర్, రవి పంతుళ్లు వేద మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, సభ్యులు మహిపాల్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని అతిథులను ఘనంగా సన్మానించారు.

## ప్రకృతి ప్రేమతోనే సుస్థిర భవిష్యత్తు..మాదిరి ప్రిథ్వీరాజ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరులోని జె.పి.ఫార్మ్‌లో సేంద్రియ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూరోకిడ్స్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొని సేంద్రియ పద్ధతులు, సహజ ఎరువుల వినియోగం వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులలో ప్రకృతి ప్రేమ, పర్యావరణ చైతన్యం పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని సూచించారు. ఇలాంటి అనుభవాత్మక పద్ధతులు విద్యార్థులను సృజనాత్మకంగా మారుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన స్కూల్ యాజమాన్యం మహేష్ ని ఆయన అభినందించారు.

## పఠాన్ చేరు ప్రభుత్వ పెద్దాసుపత్రి, నాణ్యమైన సేవలకు చిరునామా

-దేశంలో 7వ స్థానం, ఆధునిక సౌకర్యాలు, వైద్యం నిపుణులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొంటూ, టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే కేంద్రంగా నిలుస్తోందన్నారు. ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రిని అభివృద్ధి చేసి, కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 1500కి పైగా ప్రసూతి ఆపరేషన్లు, 2 లక్షలకు పైగా అవుట్‌పేషంట్ చికిత్సలు ఈ ఆసుపత్రిలో జరుగు తున్నాయని వివరించారు. 24 గంటల వైద్య సేవలు, అన్ని రకాల ల్యాబ్ పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర సర్వేలో ఈ ఆసుపత్రి దేశవ్యాప్తంగా 7వ స్థానం సాధించడం గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని వైద్యులను నియమించేందు కు త్వరలో సిఎం విజ్ఞప్తి చేయనున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలోని మరమ్మత్తు లు, పరిశుభ్రత, ఆక్సిజన్ ప్లాంట్ పునరుద్ధరణపై అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సౌకర్యాల లోపం పేరుతో రోగులను తిరస్కరించే ఘటనలు జరగకూడదని, అలాంటి చర్యలు తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్సీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

-ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి



పఠాన్ చేరు, ,(లోకల్ గైడ్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడిన ఘటనపై ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు పది లక్షలు, గాయపడిన వారికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కంకర లారీకి టార్పాలిన్ కవర్ లేకపోవడం ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, రవాణా శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రతి లారీ, డీసీఎం వాహనానికి తప్పనిసరిగా ప్రమాద భీమా కల్పించేలా మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు.



# బీరంగూడలో అయ్యప్ప స్వామి దేవాలయం భూమి పూజలో

పాల్గొన్న..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-కోటి 35 లక్షలతో వ్యయంతో ఆలయ నిర్మాణం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించ బోతున్నట్లు పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంగా సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, భక్తులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ

చైర్మన్గా ఏకగ్రీవంగా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం



హైదరాబాద్ నంబర్ 3 : (లోకల్ గైడ్ ప్రతినిధి)ఉద్యమకారుల సంఘాలు ఎన్నుకోవడం జరిగిందిఎజెండా ప్రకటన ఈ వారం రోజులలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీపై గుర్తింపుకై మన సమస్యలపై మన హక్కుల సాధనకైఉద్యమకారుల సంఘాలతో ఈ మొదటివారంలో ప్రెస్ మీట్ పెట్టనున్న ఉద్యమ రథ సారథిప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం సార్ ఉమ్మడి పది జిల్లాల వేదికగాఉద్యమకారులతో నవంబర్ నెలలో ఆత్మీయ సమావేశాలు డిసెంబర్ మూడో తారీకు నాడు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతచారి వర్ధంతి జరుపబడును ఎల్బీనగర్ చౌరస్తాలో ఉద్యమకారులతో భారీ ఎత్తున జరుపుటకు నిర్ణయించడం జరిగిందికావున ఈ విషయాన్ని ఉద్యమకారులు గమనించగలరుఉద్యమకారులకు మరో శుభవార్త డిసెంబర్ నెలలో ఉద్యమకారులకు తీపి కబురు చెప్పనున్న ఉద్యమ రథసారధి

## గణితంలో మొహమ్మద్ ఇమామ్ పాషాకు పీహెచ్ డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మొహమ్మద్ ఇమామ్ పాషా డాక్టరేట్ కు అర్హత సాధించారు. వివిధ రకాల మెట్రిక్ స్థలాలలో స్థిర, జతచేయబడిన స్థిర బిందువుల ద్వారా వినియోగంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సంక్లిష్ట గణిత సమస్యలను పరిష్కరించడంలో స్థిర, బిందువు సిద్ధాంతం, దాని వినియోగంపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇమామ్ పాషా సమగ్ర సమీకరణాలు, భిన్న అవకలన సమీకరణాలు, మాతృక సమీకరణాల వ్యవస్థలు, హొమోటోపీ సమస్యలను విస్తరించి ఉన్న అనువర్తనాలతో స్థిర, జతచేయబడిన స్థిర పాయింట్ పరిష్కారాలను నిర్ణయించడానికి వినూత్న పద్ధతులను అన్వేషించినట్టు తెలిపారు. ఈ అధ్యయనం వివరణాత్మక ఉదాహరణల ద్వారా ఒక నూతన విధానాన్ని అందిస్తుందని, దాని ప్రభావం, వాస్తవిక ప్రపంచ ఔచిత్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. గణిత విశ్లేషణ, కంప్యూటర్ సైన్స్, అనువర్తిత గణితం వంటి రంగాలలో స్థిర బిందువు సిద్ధాంతం చాలా విస్తృత మైన ప్రభావాలను కలిగి ఉందని, డాక్టర్ ఇమామ్ పాషా యొక్క అధ్యయనం దాని అవగాహన, ప్రయోజనానికి గణనీయ మైన విస్తృతిని జోడిస్తోందని వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

**కోకాపేట్ లోని క్రిన్స్ విల్లాలోని ఆయన నివాసంలో కలిసి సానుభూతి వ్యక్తం**

**తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్**

**మాజీ మంత్రి హరీష్ రావు సోదరుడు మహేష్ తో కలిసి నివాళులు**

**ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తన్నీరు సత్యనారాయణ**

**తన్నీరు సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన**



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:మాజీ మంత్రి హరీష్ రావును శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పరామర్శించారు. కోకాపేట్ లోని క్రిన్స్ విల్లాలోని ఆయన నివాసంలో కలిసి రవీందర్ యాదవ్ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఇటీవల తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని వెల్లడించారు. అలాగే హరీష్ రావు సోదరుడు మహేష్ ను సైతం కలిసి సానుభూతిని తెలిపారు.

# హైదరాబాద్ నుంచి బీజాపూర్ వెళ్లే రోడ్డులో మృత్యు ఘోష

**ఆర్టీసీ బస్సును ఢీకొన్న కంకర లోడుతో వెళుతున్న టిప్పర్ - 21 మంది ప్రయాణికులు దుర్మరణం**

**మరికొందరి పరిస్థితి విషమం**

**చేవెళ్ల సమీపంలోని మీర్జా గూడ వద్ద ఘోర ప్రమాదం**

**లి ఘటనాస్థలంలో మిన్నంటిన రోదనలు**

**గాయపడిన వారిని చేవెళ్ల, వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించిన పోలీసులులి**

**ఆస్పత్రిలో బాధితులకు కొనసాగుతున్న చికిత్స.**

**చేవెళ్ల ఆస్పత్రిలో మృత దేహాలకు పోస్టుమార్టం.**

**ఘటన స్థలాన్ని సందర్శించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, రాం మెహన్ రెడ్డి లు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, క్షత గాత్రులకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేసీయా, ప్రకటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**టిప్పర్ అతివేగం వల్లనే ప్రమాదం జరిగినట్లు అధికారుల అంచనా బస్సులో ఉన్న ప్రయాణికులపై కంకర పడడంతోనే అధిక ప్రాణా నష్టం జరిగింది**

**రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో పోలీసుల ముమ్మర సహాయక చర్యలు జెసిబి సహాయంతో మృతదేహాల వెలికితీత**

**టిప్పర్ బస్సు ఢీకొన్న**

**ప్రమాదంతో ఇరువైపులా భారీగా స్తంభించిన ట్రాఫిక్**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్) : చేవెళ్ల నియోజకవర్గంలోని మిర్జాగూడ వద్ద సోమవారం ఉదయం 6:15 నిముషాలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్తబ్దతగా ఉన్న ఈ రోడ్డులో క్షతగాత్రుల అర్థనాథాలతో అట్టుడికి పోయింది. ఈ రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్ నుంచి బీజాపూర్ వెళ్లే ప్రధాన రహదారి రక్తసిక్తమైంది. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు( టి ఎస్ 34 టి ఏ 6354) తెల్లవారుజామున 4:30 గంటలకు తాండూర్ నుంచి హైదరాబాద్ బయలుదేరింది. చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద చేవెళ్ల వైపు నుంచి కంకర లోడుతో అతివేగంగా వచ్చిన టిప్పర్ (టిజీ 06 టి 3879) ఎదురుగా వస్తున్న బస్సును డీ కొట్టింది. టిప్పర్ లోని కంకర మొత్తం బస్సులో ని ప్రయాణికులను కమ్మేయాడంతో 19 ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో , టిప్పర్ ఆకాష్ కాంబ్లె, బస్సు డ్రైవర్ దస్తగిరిలతో పాటు కల్పన(45), తారీఫ్ బాయ్ (44 ), అఖిల, నాగమణి, గున్నమ్మ, మగల్ల హనుమంతు (44), షేక్ ఖలీల్, తబస్సుమ్ జహా, నందిని, తాలియా బేగం, పది నెలల చిన్నారి, కూడుగుంట బందెప్ప, ముస్కాన్ భేగం, సాయి ప్రియ, తనుషాలు సంఘటన స్థలంనే మృతి చెందారు.లారీ క్లినర్ లక్ష్మీ నాయక్ తో సహా మరో ముగ్గురు తీవ్ర గాయలతో చికిత్స పొందుతున్నారు. మరో 9 మంది వరకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. టిప్పర్ లో ఉన్న కంకర లోడు మొత్తం ప్రయాణికులపై పడిపోవడంతోనే అధికంగా ప్రాణ నష్టం చోటుచేసుకుందని అధికారులు చెబుతున్నారు. ప్రాణాలు కోల్పోయిన చాలామంది ప్రయాణికులు బస్సులో నుంచి బయటికి వచ్చే వీలుకాక అందులోనే ఊపిరాడక కూరుకుపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 72 నుంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనస్థలానికి చేరుకోని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టి కంకరలో



కూరుకుపోయిన మృత దేహాలను వెలితి తిశారు. కంకర టిప్పర్ బస్సు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతోనే ప్రాణస్టం ఎక్కువగా చోటుచేసుకుంద తెలుస్తుంది.

### తాండూరు నుంచి హైదరాబాద్ కు...

ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. తెల్లవారుజామున కావడంతో పలువురు ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు హైదరాబాద్ కు వస్తున్నారు. వీరిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు హైదరాబాద్ లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్- బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలిసిన పలువురు వివిధ పార్టీల నేతలు ఘటన స్థలానికి తరలివచ్చారు. పోలీసులతో కలిసి స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.



### కాంగ్రెస్ ఎమ్మెల్యే కాలే యాదయ్యపై స్థానికుల నిరసన ...

మీర్జాగూడ టీఎస్ఆర్టీసీ బస్సు ప్రమాద స్థలానికి వెళ్లిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వచ్చినప్పుడు కోపంతో ఉన్న స్థానికులు ఆయనపై నిరసన తెలుపుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి బీజాపూర్ వెళ్లే రోడ్డు విస్తరించకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు విస్తరించకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు కొందరు ప్రయాణికులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కల్లె యాదయ వైపు ప్రజలు రాళ్ళు ఎత్తడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఆయన భారీ పోలీసు రక్షణలో వెనక్కి తగ్గాల్సి వచ్చింది. జనం తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తుండగా, "ఎమ్మెల్యే డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. ఈ రోడ్డులో ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏం చేస్తున్నారని



పలువురు మండిపడ్డారు. చేవెళ్ల ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన హృదయాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ప్రమాదం వివరాలను సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## గాంధీ భవన్ ఇందిరా భవన్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమీక్ష సమావేశం ప్రారంభం..






హైదరాబాద్ నవంబర్ 3 : (లోకల్ గైడ్ ప్రతినిధి)నియోజక వర్గ ఇంచార్జ్ లు, బూత్ పరిశీలకులతో సమావేశం..సమావేశంలోటీపీసీసీ అనుబంధ సంఘాల చైర్మన్ లుపాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సంపత్ కుమార్ ఎంపీలు ఎమ్మెల్యేలు, చైర్మన్ లు నాయకులు పాల్గొన్నారు

## క్రికెట్ విజేతగా నిలిచిన పోలీస్ టీం



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. సోమవారం స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్ బి ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ప్రారంభించారు. మొదటగా ఎస్పీ టాస్ వేయగా టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 63 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు 8.5 ఓవర్లలో 64 పరుగులు చేసి విజయం సాధించింది. అనంతరం విజేత, రన్నర్ జట్టులకు ట్రోఫీ లను, జట్టు సభ్యులకు మెమెంటోలు, "బెస్ట్ బ్యాట్స్‌మన్", "బెస్ట్ బౌలర్", "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డులు ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులు మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలు అని, మీడియా, పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రవి, గద్వాల సి ఐ శ్రీను, అలంపూర్ సి ఐ రవి బాబు, పి. సి. ఆర్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్. ఐ వెంకట్, హరీఫ్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మదీనగూడలో అక్రమ 3 అంతస్తుల కమర్షియల్ నిర్మాణంపై

-ముద్దంగుల మల్లేష్ ఆధ్వర్యంలో

ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కు పిర్యాదు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హఫీజ్‌పేట్ డివిజన్, మదీనగూడ గ్రామంలోని ఆర్కేడ్ ఇంపే-రియో అపార్ట్మెంట్ ఎదురుగా సుమారు 70 గజాల భూమిలో అక్రమంగా ఓ వ్యక్తి సెట్ బ్యాక్ లేకుండా మూడు అంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్



అక్రమంగా నిర్మిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. గ్రామస్తులు ముద్దంగుల మల్లేష్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ వివరించారు. ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించమని, తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే, గ్రామస్తులు చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు దర్నా చేపట్ట బోతున్నారని వారు హెచ్చరించారు. ఈ ఫిర్యాదును గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## : మద్దతు ధర కోసం నాణ్యమైన పత్తి తీసుకురావాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం బైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, రైతులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%జజ×%) ద్వారా క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుకింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 1,41,455 ఎకరాల్లో పత్తి సాగు, 11,08,646 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులంతా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే అమ్మాలని సూచించారు.పంటను బాగా ఆరబెట్టుకొని తెస్తే ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. తేమశాతం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అధికారులు సహకరిస్తారని భరోసా ఇచ్చారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్స్, 17 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. తేమశాతం విషయంలో అధికారులు సడలింపు ఇవ్వాలని ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పత్తిని వీలైనంతగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులందరికీ మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అనంతరం మార్కెట్ యార్డులో కలెక్టర్, శాసనసభ్యులు సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించారు. ప్రతి గింజ సోయా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. దశలవారీగా టోకెన్లు జారీ చేసి పంటలన్నింటినీ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర్ సంకేత్ కుమార్, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్ అహ్మద్ సిద్ధిఖీ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన

-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద ఘటన క్షతగాత్రులను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ..ఇది దురదృష్టకర ఘటన అని, మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రగాఢ సంతాపం తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని రకాల సహాయం అందిస్తుంద ని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కల్పించనున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ఏడు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.ప్రమాదం జరిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి, మంత్రులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, అధికారులను అప్రమత్తం చేసి, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ఆదేశించారని చెప్పారు. సీఎస్, డీజీపీతో సహా మొత్తం యంత్రాంగం సహాయక చర్యలలో నిమగ్నమైందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి తాము పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నా మని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై మెజిస్ట్రియ ల్ విచారణతో పాటు శాఖాపరమైన విచారణ కూడా ఆదేశించామని వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఘటనాస్థలికి వెళ్లి, పరిస్థితిని పర్యవేక్షించి, చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు

## జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, రైతులకు టోకెన్లు జారీ చేయడం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైందని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముధోల్, బోరేగావ్ (ముధోల్ మండలం), బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్ నవంబర్ 03 లోకల్ గైడ్ : ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గా చెపూరి కనక గౌడ్ నియామకం



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి గౌడ సంఘం భవనంలో జరిగిన జిల్లా ముఖ్యుల సమావేశంలో గౌజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా కుబీర్ మండల కేంద్రానికి చెందిన చేపూరి కనక గౌడ్ గారిని జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ రాష్ట్ర కోశాధికారి గర్గుల మురళి గౌడ్ రాష్ట్ర నాయకులు పడాల రాజేందర్ గౌడ్, తీగల వెంకట గౌడ్, యాగాల దశ గౌడ్ యాగండ్ల దశ గౌడ్ ముఖ్య అతిథుల పాల్గొని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకులు అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు నావంతుగా గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం కల్లు గీత కార్మికుల ఐక్యత కోసం, వారి సమస్యల పరిస్కారం కోసం కృషి చేస్తానని తెలియజేసారు నేను గత 25 సంవత్సరాలుగా గౌడ కులస్తుల ఐక్యత కోసం గీతా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ముమ్మందు గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కొరకు రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేస్తాను అన్నారు.

# డీజే పై దాడికి నిరసనగా నవంబర్ 17 న ఛలో ఢిల్లీ.




హైదరాబాద్ నవంబర్ 3 : (లోకల్ గైడ్ ప్రతినిధి)- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు "పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ.వివరణ :- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారిపై అమానుష దాడి జరిగిన నేపథ్యంలో దేశ భక్తులు ఎవరో ,దేశ ద్రోహులు ఎవరో విస్తృతంగా చర్చ జరగాలని, భారతదేశంలో ఉంటూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న వారు ,రాజ్యాంగాన్ని దిక్కరిస్తున్న వాళ్ళు దేశద్రోహులు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు " పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ ధ్వజమెత్తారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " రాజ్యాంగ వ్యవస్థలో అత్యున్నతమైనదిగా ఉన్న సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్ దళితుడైన %దీ=% గవాయ్ మీద అమానుషమైన దాడి జరిగి నెల రోజులు కావస్తున్నా నేటికీ చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణమని అన్నారు.దేశ ప్రజలంతా ఈ దారుణాన్ని ఖండించినా కూడా చట్టపరమైన వ్యవస్థలు మాత్రం కనీసం సుమోటోగా కేసు స్వీకరించకుండా దళితులను చిన్నచూపు చూసాయని అన్నారు.నిందితుడు బూట్లతో దాడి చేస్తే మౌనంగా ఉన్న వ్యవస్థలు రేపు కత్తులతో దాడులు చేసినా ఇలాగే వ్యవహరిస్తాయా అని ప్రశ్నించారు.డిల్లీ పోలీసులు, న్యాయవ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఈ దాడిని సుమోటోగా ఎందుకు స్వీకరించలేదు అని ప్రశ్నించారు.ఎన్నో సంఘటనలను పత్రికలో వచ్చిన వార్తలను ఆధారం చేసుకొని సుమోటోగా స్వీకరిస్తున్న వ్యవస్థలకు న్యాయవ్యవస్థకే సుప్రీంగా ఉన్న సుప్రీం కోర్టులో ఏకంగా చీఫ్ జస్టిస్ పైన దాడి జరిగితే మౌనంగా ఉండడం వెనుక మర్మం ఏమిటి అని అన్నారు.ఈ దాడిని ధర్మం కోసం చేశానని నిందితుడు బహిరంగంగా చెబుతుంటే, చేసిన దాడిని కొంతమంది సమర్థిస్తూ ఇంకా దాడులు చేస్తామని మాట్లాడుతుంటే ఈ దేశ వ్యవస్థల మౌనం వహించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు . ధర్మం ముసుగులో దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు ఉండవా ? కేసులు పెట్టడం జరగదా ? అరెస్టులు ఉండవా శిక్షలు వేయరా అని ప్రశ్నించారు. విశ్వాసాలు, ధర్మాలు రాజ్యాంగానికి , చట్టానికి లోబడి ఉండాల్సిందేనని అన్నారు. గవాయి మీద జరిగిన దాడి దళితులపైన, రాజ్యాంగపైన దాడిగా ఉందని అన్నారు.రాజ్యాంగం అంటే గిట్టని శక్తులే లాగే దళితులంటే చిన్నచూపు చూసే వాళ్ళే ఈ దాడికి తెగబడుతున్నాయని అన్నారు.దాడి చేసిన వాళ్ళు చెప్తున్న ధర్మాలు ఉత్తమమైనవే అయితే ఈ దేశంలో దళితులు అంటరానివారిగా ఎందుకయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆ ధర్మాలు మంచివే అయితే దళితులు పశువుల కన్నా హీనంగా ఎందుకు చూడబడ్డారో జవాబు కావాలని అన్నారు .రాజ్యాంగం ఏర్పడిన తర్వాతనే దళితులు మనుషులుగా గుర్తింపు పొందారని అన్నారు.రాజ్యాంగం వల్లనే దళితులు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు.కనుక దళితుల మీద దాడి చేయడం ద్వారా రాజ్యాంగంపై దాడి చేయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు.ధర్మాల పేరుతో దాడులు చేస్తామంటే , రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తామంటే సహించబోమని అన్నారు.రాజ్యాంగాన్ని ధిక్కరించేవాళ్లు , చట్టాలను విధ్వంసం చేసేవాళ్ల దేశద్రోహులుగా మిగిలిపోతారు అన్నారు.ఇప్పుడు దేశంలో దేశభక్తులు ఎవరో , దేశద్రోహులు ఎవరో చర్చ విస్తృతంగా జరగాలని అన్నారు.దేశభక్తులు ,దేశ ద్రోహులు అనే వాటికి నిర్దిష్టమైన నిర్వచనం రావాలని అన్నారు.భారతదేశంలో ఉంటూ భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండేవాళ్ళు, రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్ళే దేశభక్తులు అవుతారని అన్నారు.భారతదేశంలో ఉంటూనే భారత రాజ్యాంగాన్ని ధిక్కరించే వాళ్ళు, రాజ్యాంగాన్ని అవహేళన చేసేవాళ్ల దేశద్రోహులవుతారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రపంచమంతా కీర్తించి ఆయన జన్మదినాన్ని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటిస్తే , అంత గొప్ప రాజ్యాంగం మీద దేశంలోని కొంతమంది మూరు?లు దాడులు చేస్తుండడం దుర్మార్గమని అన్నారు.ఉన్నత న్యాయవ్యవస్థలో కూడా దళితులకు అడుగడుగున అవమానాలు జరుగుతున్నాయని అన్నారు. ఉన్నత వర్గాల చెందిన వారైతే ఒక విధంగా దళిత వర్గాల చెందిన వాళ్లయితే మరొక విధంగా వ్యవహరిస్తూ వివక్షతను పాటించడం న్యాయవ్యవస్థలోని కొన్ని శక్తులకు అలవాటైందన్నారు.ఉన్నత వర్గాల జడ్జీలు ఏవైనా లోపాలను లేవనెత్తితే వాటిని న్యాయసమీక్ష కోణంలో చూస్తున్నారని దళిత వర్గాల చెందిన జడ్జీలు లోపాలను లేవనెత్తితే న్యాయవ్యవస్థ ధిక్కారం కింద కేసులు పెట్టి శిక్షించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. అందుకు హైకోర్టు జస్టిస్ కర్ణన్ గారికి వేసిన శిక్ష సాక్ష్యం అని అన్నారు.దళితులపై జరుగుతున్న వివక్షతను, అణచివేతను దళిత సమాజం గట్టిగా ఎదుర్కోవడానికి సిద్ధమవుతుందని అన్నారు.అందులో భాగంగా జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ , కేసు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 17 న ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని , దేశ రాజధానిలో లక్షలాదిమందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ చేపడుతామని అన్నారు.దళితుల ఆత్మగౌరవం కోసం , న్యాయవ్యవస్థ గౌరవం కోసం , రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం దేశ వ్యాప్తంగా దళిత, అణగారిన వర్గాల ప్రజలు మరియు ప్రజాస్వామికవాదులు డిల్లీకి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు .మొన్న హైదరాబాదులో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ ర్యాలీ పెద్ద ఎత్తున విజయవంతమైందని కానీ కొన్ని పత్రికలు కొన్ని న్యూస్ చానల్స్ ఆ ర్యాలీ వార్తలను తొక్కిపట్టడానికి అన్ని రకాలుగా ప్రయత్నం చేయడం జరిగిందని అన్నారు .గవాయి గారిపై జరిగిన దాడిని నిరసిస్తూ దళిత సమాజం రోడ్ల మీదికి వచ్చి పోరాటం చేస్తుంటే ఆ పోరాటానికి సంబంధించిన వార్తలు ప్రచురించకుండా, బాధితుల వైపు కాకుండా నిందితుల వైపు ఉండడానికి కొన్ని మీడియా సంస్థలు ప్రయత్నిస్తున్నట్లు అర్థమవుతుందని , ఇది సరైనది కాదని, దీనిని దళిత సమాజం గమనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకుడు సొట్ట నరేంద్రబాబు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఇంజం వెంకటస్వామి మాదిగ, ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ నరసింహ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఇటిక శ్రీ కిషన్ మాదిగ ప్రధాన కార్యదర్శి దప్పు మల్లికార్జున మాదిగ, రేణుక మాదిగ,సుజాత మాదిగ తదితరులు పాల్గొన్నారుమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి -( , ఎమ్మార్పీఎస్)గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు

## చేప పిల్లలను లక్ష్యం మేర పెంచేందుకు సకాలంలో చెరువుల్లో వదలాలి




గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు, లక్ష్యంమేర చెరువుల్లో చేప పిల్లలను సకాలంలో వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, ఇతర జలాశయాల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం పై సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సీజన్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా వీటి పెంపకానికి రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలుకు టెండర్ ప్రక్రియ పూర్తయిన కొన్ని జిల్లాల్లో చేప పిల్లలను చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈనెల 20 లోగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మాంసాహారంలో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు వీటి ప్రయోజనం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల వంటి జలాశయాల వద్ద చేపల స్టాల్స్, ఐస్ ప్లాంట్స్ ఏర్పాటుచేసి ఆక్వా కల్చర్ అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆయా జిల్లాల్లోని స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులను చేప పిల్లలను నీటిలో వదిలే కార్యక్రమంలో పాలుపంచుకునేలా అధికారులు నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 30 శాతం చేప పిల్లలను చెరువుల్లో వదిలి రాష్ట్రంలోనే ముందున్నామని తెలిపారు. జిల్లాలో సుమారు రూ.2.50 కోట్ల నిధులతో 1.90 కోట్ల చేప పిల్లలను ఆయా చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 375 చెరువులు ఉండగా ప్రస్తుతం 236 చెరువుల్లో చేప పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. మిగతా చెరువుల్లోనూ నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో స్పష్టత తీసుకొని, వాటిలోనూ చేప పిల్లల పెంపకానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు టీ మత్స్య మొబైల్ యాప్ గురించి ఇప్పటికే జిల్లాలో అవగాహన కల్పించామని, లబ్ధిదారు లందరూ తమ వివరాలను ఇందులో నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రాజోలి, గట్టు, రేవులపల్లిలో చేపల మార్కెట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బేల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాణి లో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత నివ్వాలి-అదనపు కలెక్టర్ కే చంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్): ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వరపరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (25) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 15, ఇతర శాఖలకు 10, మొత్తం 25 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమానికి ముందు చేవెళ్ల మీర్జా గూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన వారికి సంతాపంగా రెవిన్యూ, మున్సిపల్, మండల అధికారులు, తహసీల్దార్ లు, సూపరిండెంట్లు ఇతర అధికారులు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రాగ్ జోల్ యాత్ర కరపత్రాలు విడుదల కార్యక్రమం లో పాల్గొన్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్



లోకల్ గైడ్ షాద్ నగర్: ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలనగర్ మండలంలో సేవాలాల్ సేన రెండోవ ప్రజా రగ్ జోళ్ యాత్రలో భాగంగా రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం: రెండోవ ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు విడుదల చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్, భోజు మహారాజ్, నాయక్, జర్నల్ సెక్రెటరీ రేఖ్య, రాంచదర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్, రఘు నాయక్, రంగారెడ్డి జిల్లా జర్నల్ సెక్రటరీ సేవ్య రాథోడ్, రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షుడు సచిన్ నాయక్, కేశంపేట మండల్ ఉపాధ్యక్షులు నేనావత్ రవి నాయక్, మాజీ సర్పంచులు మరియు జాతి పెద్దలు పాల్గొన్నరు



## ప్రజా రాగ్ జోల్ యాత్ర కరపత్రాలు విడుదల కార్యక్రమం లో పాల్గొన్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్



షాద్ నగర్(లోకల్ గైడ్ ): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలనగర్ మండలంలో సేవాలాల్ సేన రెండోవ ప్రజా రగ్ జోళ్ యాత్రలో భాగంగా రాష్ట్ర నాయకులు మరియు జిల్లా



నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం: రెండోవ ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్, భోజు మహారాజ్, నాయక్, జర్నల్ సెక్రెటరీ రేఖ్య, రాంచదర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్, రఘు నాయక్, రంగారెడ్డి జిల్లా జర్నల్ సెక్రటరీ సేవ్య రాథోడ్, రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షుడు సచిన్ నాయక్, కేశంపేట మండల్ ఉపాధ్యక్షులు నేనావత్ రవి నాయక్, మాజీ సర్పంచులు మరియు జాతి పెద్దలు పాల్గొన్నరు.

## బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత..... జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి




పెద్దపల్లి, నవంబర్-03:- (లోకల్ గైడ్)బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి తెలిపారు. జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం అద్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు. ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్ల ల ఛేత ప్రతిజ్ఞ చేయించారు . హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత, సఖి సిఏ స్వప్న, ఐసిపిఎస్ (పిఓఎస్ఐ) కనకరాజు మరియు సిబ్బంది,నశా ముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,పోలీస్ సిబ్బంది మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ లో శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో

-నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపనలో

పాల్గొన్న..మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ దుర్గా భవాని సహిత శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నవగ్రహాల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో నల్ల సత్యనారాయణ దంపతులు, ప్రభాకర్ రెడ్డి దంపతులు, మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరు గోపాల్, తల్లారి రాములు, కొల్లూరి యాదగిరి, గోనే నరసింహారెడ్డి, తుమ్మల బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు వరకు ఉన్న లెక్కల ప్రకారం జూబ్లీహిల్స్ లో 10 నుండి 12 వేల మెజారిటీ తో విజయం సాధిస్తుంది.




హైదరాబాద్ నవంబర్ 3 : ( లోకల్ గైడ్ ప్రతినిధి)ఏ రాజకీయ పార్టీ తో లాలూచి లేకుండా నేను చేసిన సర్వే ఇది- సైదులు. చెప్పారు సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విధంగా వివరాలు వెల్లడించారు ఈయన సర్వే ప్రకారం ప్రకారం 45.1 శాతం కాంగ్రెస్, బీఆర్ఎస్ 39.4 శాతం,15.3 శాతం బిజెపి వస్తుందని ఆయన పేర్కొన్నారు. నెలరోజుల నుండి 5000 మంది ఒపీనియన్తో 18 మంది సిబ్బందితో ముగ్గురు ఇన్చార్జిలతో ఈ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేకు కేకే లాంటి వాళ్ల సర్వే తో ఎలాంటి సంబంధం లేదని ఆయన వెల్లడించారు. నవీన్ యాదవ్ వ్యక్తిగతంగా చాలా మంచివాడని ఆయన చేసినటువంటి సేవలు ప్రజలు గుర్తు పెట్టుకొని ప్రజలు నవీను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని సిద్ధంగా ఉన్నారని తెలిపారు, కొసమీర్పుగా బిజెపి క్షేత్రస్థాయిలో ప్రచారంలో ముందడుగుకు వెళితే సెకండ్ ప్లేస్ కు వస్తుందని చెప్పారు. టిఆర్ఎస్ బలహీనమైన అభ్యర్థిని నియమించిందని వీటి అన్నిటి అనుకూలంగా కాంగ్రెస్ కే విజయం అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆయన సర్వేలో తెలియజేయడం జరిగింది

## చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి..... రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి

**నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి**

**మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**




పెద్దపల్లి, నవంబర్ 03: (లోకల్ గైడ్)చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి




శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాబోయే శనివారం నాటికి చేప పిల్లల సరఫరా దారులను గుర్తించి నిర్దిష్ట గడువులోగా నీటి వనరులలో చేప పిల్లల విడుదలకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్లు..

**48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ..**

**పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..**

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు మేలు...**

**అన్నదాతలకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు..**



పెద్దపల్లి "నవంబర్బీ3బీ బీ(లోకల్ గైడ్)కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ మరియు కూనారం గ్రామంలో మరియు ఓదెల మండలం కొలనూరు, గోపరపల్లి గ్రామాల్లో ఐకేపీ మరియు సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...అనంతరం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు ?59,00,000/- లక్షల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు గారు..

**ఈ సందర్భంగా మాట్లాడుతూ...**

రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో మరియు ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు.

## ముళ్ళ పొదలు తొలగింపు.

- లోకల్ గైడ్ కథనానికి స్పందన.


లోకల్ గైడ్ తెలంగాణ RNI NO.:APBIL/2013/50718
www.localguidenews.com
Page 6 - 03 Nov 2025

ముళ్ల పొదల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్.

- పొంచివున్న ప్రమాదం.

- చూసి చూడనట్లు విద్యుత్ అధికారుల తీరు.

లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలో ఓ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ముళ్ళ పొదల మధ్య దర్శనమిస్తుంది. పూర్తి వివరాలు... మండల కేంద్రంలోని ఎస్సీ కాలానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా ముళ్ల పొదల మధ్య కొట్టుమిట్టాడుతుంది. ముళ్లపొదల కొమ్మలు విద్యుత్ వైర్లకు తాకడంతో నిత్యం విద్యుత్ సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు మంటలు కూడా వెలరేగిన్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఇదిలా ఉంటే... నిత్యం ఇదే మార్గం గుండా విద్యుత్ అధికారులు తిరుగుతుంటారు కానీ, మాకు ఎలాంటి సంబంధం లేదు అనే విధంగా విద్యుత్ అధికారుల తీరు కాలనీవాసులను విస్మయానికి గురిచేస్తుంది. ప్రమాదం జరగక ముందే, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విద్యుత్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.




లోకల్ గైడ్/తాండూర్: నిన్న (ఆదివారం) "ముళ్ళ పొదల మధ్య విద్యుత్ ట్రాన్స్ఫార్మర్" అనే శీర్షికతో లోకల్ గైడ్ తెలంగాణ దినపత్రికలో ప్రచురించిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న ముళ్ల పొదలను, కొమ్మలను తొలగించి విద్యుత్ సమస్యకు చెక్ పెట్టారు. చాలా రోజుల నుంచి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముళ్ల పొదలు దర్శనమిచ్చాయి. దీంతో నిత్యం విద్యుత్ సమస్యలు తలెత్తడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివారం ప్రచురించిన కథనానికి విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ముళ్లపదలను తొలగించి సమస్యకు పరిష్కారం చూపారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



మిడ్జిల్ నవంబర్ 3(లోకల్ గైడ్):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం పరిధిలోని మిర్జాగూడ గ్రామం వద్ద సోమవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదం ప్రాంతాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ భయానక ప్రమాదంలో 20 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై జడ్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం వివరాలు తెలుసుకున్న ఆయన, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ఈ దుర్ఘటనను తట్టుకునే ధైర్యం పొందాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎర్ర శేఖర్ పేర్కొన్నారు. ఈ హృదయ విదారక ఘటన తనను వ్యక్తిగతంగా ఎంతో బాధకు గురి చేసిందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన కోరారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు.

- రోడ్డు నిబంధనలు పాటించాలి
- పెద్దేముల్ ఎస్సై వేణు కుమార్ వెల్లడి.
- పెద్దేముల్ మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ.



లోకల్ గైడ్/ తాండూర్: తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని పెద్దేముల్ ఎస్సై వేణుకుమార్ సూచించారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వేణుకుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు సరియైన మార్గంలో వెళుతూ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, తద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవీందర్ రెడ్డి, జగన్, జైపాల్ రెడ్డి, నవీన్, భీమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
మంగళవారం -04- నవంబర్,- 2025

## ఆర్టీసీ బస్సు ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన
# జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



మిడ్జిల్ నవంబర్ 3(లోకల్ గైడ్):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని మిర్జాగూడ గ్రామం వద్ద హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ఆర్టీసీ బస్సు ప్రమాదం ప్రాంతాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ ఘటనలో పలుఉరి ప్రాణ నష్టాలు సంభవించాయి.ఈ దుర్ఘటనపై జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.గాయపడిన వారికి తగిన మెరుగైన వైద్యం అందించేలా వైద్య సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ విషాద ఘటనలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ఈ దుర్ఘటనను తట్టుకునే ధైర్యం పొందాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను,అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.

## ఊర్కొండ పేటలో
## 600 మీటర్ల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### ప్రజా మౌలిక వసతుల
### అభివృద్ధికి ప్రాధాన్యత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



మిడ్జిల్ నవంబర్ 3(లోకల్ గైడ్):గ్రామాల అభివృద్ధి మరియు ప్రజా మౌలిక వసతుల మెరుగుదల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అనిజడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు సోమవారం ఊర్కొండ పేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని మరియు సమీపంలోని దర్గాను దర్శించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కార్యక్రమాల భాగంగా 600 మీటర్ల పొడవు గల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మరియు ప్రజా మౌలిక వసతుల మెరుగుదల ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి గ్రామంలో రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయాలు వంటి ప్రాథమిక వసతులను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బోరబండలో బీజేపీ సీనియర్
## మహిళా నాయకురాలు విజయ గారు పాలకుర్తి
## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక



పాలకుర్తి ((లోకల్ గైడ్)బోరబండ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు విజయ సోమవారంరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆత్మవిశ్వాసాన్ని తిరిగి నిలబెడుతున్న శక్తి. రాష్ట్ర అభివృద్ధి, మహిళా సాధికారత దిశగా పార్టీ చేస్తున్న కృషి ఫలితంగా అనుభవజ్ఞులు, నిబద్ధతగల నాయకులు కాంగ్రెస్ వైపు వస్తున్నారు అని అన్నారు.కాంగ్రెస్‌లో చేరిన విజయ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే సామర్థ్యం ఉన్న నాయకత్వం కాంగ్రెస్‌కే ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి దిశలో కొనసాగుతున్న పాలన నన్ను ఆకర్షించింది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిప్యూటీ మేయర్ సతీమణి హబీభా సుల్తాన, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.

## చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన చాలా బాధాకరం
## రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్



లోకల్ గైడ్ కేశంపేట:చేవెళ్ల సమీపంలో చోటుచేసుకున్న బస్%-%టిప్పర్ లారీ భయంకర రోడ్డు ప్రమాదంలో 24మంది మృతి చెందిన ఘటనపై షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలనికి చెందిన కంచుకోట మహేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రాణ నష్టం కలిగిన ఈ ఘటనపై భారత ప్రధాని లినరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతికి గురై వారి ఆత్మకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయంగా మరణానికి 200000 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50000 వేల రూపాయలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంగా చనిపోయిన వారికి 500000 లక్షల రూపాయలు మరియు గాయపడిన వారికి 200000 లక్షల రూపాయలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ కోరారు.

## కొడకండ్ల కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం.



కొడకండ్ల (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారం సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే బోరబండ ఇన్‌చార్జి మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారవత్ సురేష్ నాయక్, మరియు రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్,అశోక్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,హరికృష్ణ గౌడ్ ,సాత్విక్,లతో కలిసి ఓటర్ల మద్దతు కోరుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికీ తిరిగి, అపార్ట్ మెంట్ లలో పర్యటిస్తూ ఓటర్ల తో మమేకమవుతూ "కాంగ్రెస్ గెలుపే ప్రజల అభివృద్ధికి మలుపు " అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజల సంక్షేమం, హైదరాబాద్ అభివృద్ధి మా ముఖ్య లక్ష్యమన్నారు జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాం. రోడ్లు, డ్రైనేజ్, మైనార్టీ సంక్షేమం, యువత ఉపాధి అవకాశాలపై ప్రాధాన్యత ఇస్తామన్నారు.ప్రజల ఓటర్ల ఆశలు నెరవేర్చగల ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గ చేతి గుర్తు కు ఓటు వేసి విజయం సాధింపజేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రచారంలో కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా
## ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
## నేతృత్వంలో బోరబండలో ఇంటింటి ప్రచారం.



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచార శరవేగంగా సాగుతోంది. బోరబండ డివిజన్ ఇంచార్జ్ మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, బోరబండ డివిజన్ ఇంచార్జ్ మరియు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్ రావు కూడా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు..ప్రచార సమయంలో నాయకులు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించి ప్రజలు అదే నమ్మకాన్ని మరోసారి చాటాలని కోరారు.ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూజూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, న్యాయం కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆ ఆశలను నెరవేర్చగలదు. బోరబండలో జరుగుతున్న ఈ ప్రచారం కాంగ్రెస్ శక్తిని ప్రతిబింబిస్తోంది, అన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ ఆలోచనలను, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలి. బోరబండ నుండి జూబ్లీహిల్స్ విజయం ప్రారంభం కావాలి, అని కార్యకర్తలను ఉత్సాహపరిచారు..ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, బూత్ కమిటీ ఇంచార్జ్‌లు మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.



## మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో దరిపల్లి అనంత రాములు
## ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ మై భారత్



ఖమ్మం లోకల్ గైడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల గారి ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ గారి సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కదారి ఉష బ్లాక్ ఫ్లవర్ స్పోర్ట్స్ మీట్ దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, షటిల్ మరియు రన్నింగ్ ఆటలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ మెడల్స్ షీల్డ్స్ అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమమునకు తమ యొక్క సహాయ సహకారాలు అందించినందుకు గాను దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డా. దరిపల్లి కిరణ్ గారికి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిరంజీవి గారికి మరియు కళాశాల యాజమాన్యానికి మై భారత్ ఖమ్మం వారు కృతజ్ఞతలు తెలియజేసారు.




## నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ...
## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్
## రాజగోపాల్‌లిలోకల్ గైడ్ ఖమ్మం

**కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి**

**ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్‌నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు**




ఖమ్మం జిల్లా (లోకల్ గైడ్)కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారుయాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారులోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.



నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావునామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావుసంధ్యారాణి, పోలీస్ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## ఆస్పిరేషనల్ బ్లాక్స్ కార్యక్రమం అమలు చేయాలి

- కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి అలగు వర్షిణి.




గట్టు, లోకల్ గైడ్ :ఆస్పిరేషనల్ బ్లాక్స్ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలి. నిర్దేశిత వివిధ రంగాల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి సాధించేందుకు జిల్లాలోని గట్టు మండలంలో అమలు చేస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం విజయవంతం చేయాలని ఏబీపీ జిల్లా అధికారి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి అలగు వర్షిణి జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంకు జిల్లాలోని గట్టు మండలం ఎంపికవడంతో జిల్లా అధికారిగా ఉన్న ఆమె సోమవారం అక్కడ పర్యటించారు. గట్టులోని సాంఘిక సంక్షేమ వసతిగృహ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై కార్యక్రమం పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పోషణ, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో చెప్పుకోదగ్గ పురోగతి సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఏబీపీ లోని 39 అంశాలు కీలక పనితీరు సూచీలుగా పేర్కొనడం జరుగు తుందన్నారు. జిల్లాస్థాయి, సంబంధిత శాఖల అధికారులు ప్రతి సూచీలో సాధించిన పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించా ల్సిందిగా ఆదేశించారు. అనంతరం నల్లగట్టు తాండ లో అంగన్వాడి కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కేంద్రం నిర్వహణకు సంబంధించిన వివిధ రికార్డులను, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధార్ ఎన్రోల్మెంట్ పెంచాలని, లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు, గర్భిణీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, చేనేత జౌళి శాఖ అధికారి గోవిందయ్య, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్నయ్య, ఇతర మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకుంటాం:
## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్,మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్, బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు, బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ టీఎన్జీవో, టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి ఆర్ డి ఓ పిడి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావూసింగ్,ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, భైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎంపిడిఓ ల సంఘం, కూతురు శ్రీనివాస్ రెడ్డి, ఎం పి ఓ ల సంఘం, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీతోనే నగర అభివృద్ధి సాధ్యం
## ఉమ్మడి పాలమూరు
## ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి

### 277,278,279,280,బూత్ లలో
### మాగంటి సునీతమ్మ గెలుపుకోసం ఎన్నికల ప్రచారం



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ తోనే హైదరాబాద్ నగర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలోని 277,278,279,280,బూత్ లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి.ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్లు మహేష్ యాదవ్ శేఖర్,దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు మిట్టు, రామక్రిష్ణ,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,సత్య నారాయణ, హన్మంత్ రెడ్డి పురుషోత్తం రెడ్డి,భూత్ ఇన్చార్జులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన చాలా బాధాకరం
## మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి
## బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )చేవేళ్ల మీర్జాగూడ వద్ద బస్సు రోడ్డు ప్రమాద ఘటన దురదృష్టకరం, ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం చాలా బాధాకరం అని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్తిస్తున్నట్లు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.ప్రమాదంలో గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించిమృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు..

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన
## షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వివిధ మండలకు చెందిన 74 మంది లబ్ధిదారులకు మంజూరైన 30లక్షలు 6వేలు రూపాయల గల సీఎం సహాయ నిధి మంజూరైన చెక్ లను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ,ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం
## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ



రామగుండం నవంబర్ 3 (లోకల్ గైడ్) అంతర్గాం మండల కేంద్రంలోని విస్సంపేట గ్రామంలో,మేడిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ , వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును వివరించారు. ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ, వారికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించగలిగే విధంగా అన్ని సదుపాయాలు కల్పించనున్నామని హామీ ఇచ్చారు అలాగే, అంతర్గాం మండల ప్రాంతం పచ్చని ధాన్య గోదాముగా పేరు తెచ్చుకోవాలంటే రైతులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు, ప్రభుత్వం అందించే రైతు బంధు, రైతు భీమా, సమగ్ర నీటి సదుపాయాలు, విత్తనాలు మరియు ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ , గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల అధికారులు, పౌరసరఫరాల సంస్థ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తాగునీరు, విశ్రాంతి వసతులు, తూకం యంత్రాలు మరియు సాంకేతిక సహాయ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్ గారు స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన స్థానిక రైతులతో సంభాషించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు

## వరి,మొక్కజొన్న కొనుగోలు
## కేంద్రాలు ప్రారంభించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రైతు సంక్షేమమే ధ్యేయం - చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్**

**ప్రైవేట్ వారికి అమ్మి మోసపోకండి: వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్**

**రైతులకు న్యాయం చేయాలి: పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నాణ్యత కొంచెం అటు ఇటుగా ఉన్నా ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వంతో మాట్లాడుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండల పిఎసిఎస్ ద్వారా వరి, మొక్కజొన్న మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ తదితర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రతి గింజను కొనుగోలు చేసేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులు నిరంతరం రైతులకు వెన్నంటే ఉండి వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూడా రైతుల పట్లగా సానుకూల దృక్పథంతో ఉందని, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇబ్బందుల నివారణకు కృషి చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతులకు నష్టం వాటిల్లకుండా పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలో 37, మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు చేయబడుతుందని, అదేవిధంగా 14 వేల మెట్రిక్ టన్నుల మక్కను పండిస్తున్నారని వెల్లడించారు. రైతులు కొంచెం ఆరబెట్టి నాణ్యతతో తీసుకువస్తే మంచి ధరలు వస్తాయని, ప్రైవేట్ వారికి అమ్మి మోసపోవద్దని కోరారు. పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల కారణంగా చాలా మటుకు ధాన్యం పచ్చిగా మారడం, నలుపు రంగులోకి రావడం జరిగిందని అలాంటి రైతులకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, భరత్ లహుటి, తిరుపతి రెడ్డి, క్యూ సెట్ శ్రీనివాస్, పాండురంగారెడ్డి రైతాంగం తదితరులు పాల్గొన్నారు..

## సత్యనారాయణ రావు చిత్ర పటానికి
## నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ జగన్ నాయక్



లోకల్ గైడ్ కేశంపేట: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తనీరు హరిష్ రావ్ తండ్రీ సత్యనారాయణ రవు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ జగన్ నాయక్ అనంతపురం హరిష్ రావు ను కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జగన్ నాయక్ శ్రీను నాయక్ పాల్గున్నారు.

## అక్రమ అరెస్టులతో
## విద్యార్థి ఉద్యమన్ని ఆపలేరు

ప్రజాపాలనలో అక్రమ అరెస్టుల?

ఈరోజు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి పిలుపునిచ్చారు...

అందులో భాగంగా ఎస్ఎఫ్ఐ షాద్నగర్ డివిజన్ కమిటీ సభ్యులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది...

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల 8500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. 2023-2024 - విద్యాసంవత్సరం 2000కోట్లు,2024 -2025 విద్యాసంవత్సరం -2100 కోట్లు ,2025-2026 -విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం 10,400 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు -300 కోట్లు, దీపావళి -900 కోట్లు నవంబర్ నెలలో -300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు.ప్రభుత్వ కళాశాలలో, హస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు. ఇంకోప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి అని ఆలోచనలో ఉన్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు యాజమాన్యాలకు తగు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్నగర్ టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు ఆదిల్ ఎస్ఎఫ్ఐ షాద్నగర్ టౌన్ కమిటీ సభ్యులు చరణ్, వంశీ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.....

## వికారాబాద్, హైదరాబాద్
## రోడ్డుపై ప్రమాదాలకు ప్రభుత్వం బాధ్యత

-వహించాలి..భేరి రామచంద్ర యాదవ్



చేవెళ్ల, (లోకల్ గైడ్ ప్రతినిధి): వికారాబాద్ నుండి హైదరాబాద్ మధ్య చేవెళ్ల రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భేరి రామచంద్ర యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల మిర్జాపూర్ వద్ద ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో నిరపరాధులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. వికారాబాద్, హైదరాబాద్ రహదారి (అప్పా జంక్షన్ వరకు) విస్తరణ పనులు తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఆలూరు ప్రాంతంలో గతంలో జరిగిన ప్రమాదాలతో అనేక కుటుంబాలు దుఃఖంలో మునిగిపోయాయని గుర్తుచేశారు. కోర్టులు చొరవ తీసుకుని రహదారి విస్తరణకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిఎం రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా పై దృష్టి పెట్టాలని కోరారు

## ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి.
## జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- నవంబర్ 15వ తేదీన శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ వి బి నిర్మల గీతాంబా తెలియజేశారు.వరంగల్ న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నవంబర్, 15-2020 శనివారం రోజున నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టు లలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని



తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్, చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం సాయి కుమార్, ఇతర న్యాయమూర్తులు, పోలీస్ ఉన్నతాధికారులు గిరి కుమార్ కలకోట, నరసయ్య, రవీందర్ రెడ్డి, యన్.వెంకటేష్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ వారు తెలిపారు.

## ఆర్.ఎం.పి, పిఎంపీలకు ప్రభుత్వ
## గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు సంఘటతంగా పోరాడుదాం.

ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య.



తొర్రూరు(లోకల్ గైడ్)ఆర్ఎంపీ,పీఎంపీ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు సంగటితంగా పోరాడదాం అని ఆర్.ఎం.పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య అన్నారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంఘాలు ఎన్నున్నా ఏది ఏమైనా సంఘాలన్నీ ఒక తాటిపైకి వచ్చి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేసేంతవరకు కలిసి పోరాటాలు చేయాలని కోరారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అప్పజెప్పిన నా బాధ్యతను నిబద్ధతతో సక్రమంగా నిర్వర్తిస్తూ ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పైన అనునిత్యం పోరాటం చేస్తానని అన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి చర్యలు



హైదరాబాద్ నవంబర్ 3 :(లోకల్ గైడ్ ప్రతినిధి) వ ు ు ఖ ్య వ ు ం ( తి ఆదేశాలకనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్యం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు

## టిప్పర్ బస్సు డీ కొట్టిన ప్రమాదంలో
## 21 మంది మృతి చెందటం విచారకరం -

**మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మృతుల కుటుంబాలకు**

**ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి**



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం పరిధిలోని మిర్జాగూడ వద్ద టిప్పర్, బస్సు ను డీ కొట్టిన ఘటన లో 21 మంది అమాయకులు మృతి చెందటం విచారకరమని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వి ఆర్ యస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి ఈ కార్తీక్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి సోమవారం ఘటన స్థలాన్ని సందర్శించారు. ఇంతటి ఘోరం జరుగటం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. గతంలో ఆలూరు వద్ద జరిగిన లారీ ప్రమాదం జరిగినప్పుడే సంబంధిత అధికారులకు ఈ రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని తాను చెప్పడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు తాను ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా గాయపడిన క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన
## -భారాస సీనియర్ నాయకులు..రవీందర్ యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పరామర్శించారు. కోకాపేట్‌లోని క్రిన్స్ విల్లాలో హరీష్ రావు నివాసంలో కలిసి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హరీష్ రావు తండ్రి తన్నీరు సత్య నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యనారాయణ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన రవీందర్ యాదవ్, హరీష్ రావు సోదరుడు మహేష్‌ను సైతం కలిసి సంతాపం తెలిపారు.

## చేవెళ్ల మీర్జాగూడ బస్సు
## రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం

**మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరం వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో పత్తి రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన కొనుగోలు కేంద్రాలలోని పత్తిని అమ్ముకోవాలని సూచించారు.రైతులు దళారుల నుండి మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసిఐ జిల్లా వ్యవసాయ అధికారులు,తహసిల్దార్ జ్యోత్స్న,కాంగ్రెస్ నాయకులు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ కార్కూరి రాంచందర్,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండి ఈసా,నాయకులు మాసాడి తిరుపతి,అధికార ప్రతినిధి బత్తుల రవి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐలో చేరిన యువజన విద్యార్థులు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని భగత్ సింగ్ భవన్ లో సోమవారం సిపిఐ తాండూర్ మండల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురు యువజన విద్యార్థులు జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీ సిద్ధాంతాలు వచ్చి పార్టీ పేద ప్రజల కోసం చేపడుతున్న పలు పోరాటాల స్ఫూర్తితో యువజనులు పార్టీలో చేరినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,భయ్యపు మొగిలి,నరాల ప్రహ్లాద్,బట్టి శంకర్,కొండు సాయికుమార్,ఎలిగేటి భీమేష్,కంబాల చందు,రాచర్ల అజయ్,ఒంగ్రె రాజేష్,ఆత్రపు ప్రశాంత్,తాళ్లపల్లి సాయికుమార్,బోరే గట్టయ్య,వేములవాడ నరేష్,వేణుగోపాల్,అరవింద్,సోయల్ తదితరులు చేరారు.

### మత్స్యకారుల సంక్షేమం దిశగా చేప పిల్లల పంపిణీ

## రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖల మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మత్స్యశాఖ, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇందు కోసం రూ. 122.22 కోట్ల రూపాయలను కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, ఎలాంటి అభియోగాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. టి మత్స్య యాప్ లో ప్రతి రోజు వివరాలను నవీకరించాలని, ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 7 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో చేప పిల్లల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలలో చేపల రిటైల్ మార్కెట్ కు అనువైన స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసే విధంగా మత్స్యకారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి గాను 167.21 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 892 చెరువులు ఉన్నాయని, మత్స్యకారుల సంక్షేమం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేప పిల్లల పంపిణీకి సంబంధించి కమిటీల ఏర్పాటు యాక్షన్ ప్లాన్ పూర్తి చేయడం జరిగిందని చేప పిల్లల పంపిణీకి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమాసింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల మీర్జాగూడలో బస్సు ప్రమాద ఘటనపై మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి తీవ్ర విచారం



మిడ్జిల్ నవంబర్ 3(లోకల్ గైడ్): చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బస్సుపై టిప్పర్‌లోని కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమని పేర్కొన్నారు. ఈ విషాద ఘటన రాష్ట్ర ప్రజలందరినీ కలిచివేసిందని, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు తక్షణం అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి విషాద ఘటనలు మరలా చోటు చేసుకోకుండా రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యానికి తావులేకుండా కఠినమైన నిబంధనలు అమలు చేయాలని మాజీ మంత్రి సూచించారు.

### చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో...

### మృతదేహాలకి పోస్టుమార్టం పూర్తి.. బంధువులకు అప్పగింత



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో మీర్జా గూడ లో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృత దేహాలకు పోస్ట్ మార్టరం నిర్వహించి వారి కుటుంబాలకు అప్పగించారు. ఈ ఘటనలో తెలంగాణ ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. మీర్జా గూడ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేశారు. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, విద్యార్థి అఖిల మృతదేహాలని తాండూరుకు పంపించారు. అలాగే, కల్పన, గుణమ్మ మృతదేహాలు హైదరాబాద్ బోరబండకు.. తారిబాయి మృతదేహం గంగారం తండాకు తరలించారు.

## పంట నష్టపరిహారం 20,000 వెంటనే అందించాలి

### విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలిబి ఎస్ పి డిమాండ్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: సోమవారం బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అధికారులకు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిలు 8500కోట్లు విడుదల చేయాలనీ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, జిల్లా ఇంచార్జ్ సి. కళ్యాణ్, మాజీ రాష్ట్ర ఈసీ మెంబెర్ పృథ్వీరాజ్ మరియు బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ రాష్ట్రములో కురుస్తున్న అకాల వర్షాల వలన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, కందులు ఇలా అనేక రకాల పంటలు వేసిన రైతులు అకాల వర్షాల వలన తీవ్ర నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి ఎకరాకు 20,000/-ల రూపాయల పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అట్లాగే గత నాలుగు సం.రాల నుండి ప్రయివేట్ కాలేజీలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజ్ రీ ఎంబర్స్మెంట్ 8500 కోట్ల బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. వెంటనే ప్రభుత్వం 8500 కోట్ల ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు రీ ఎంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు %జుఔా% విద్యార్థులను చదువుకు దూరం చేయడమే అన్నారు. నిరుపేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రను బిఎస్పీ పార్టీ ఎన్నటికీ సహించదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై ఉన్న శ్రద్ధ, ప్రజల సమస్యలు తీర్చడంపై లేదని మండిపడ్డారు. ఒక్క నియోజకవర్గ ఉప ఎన్నిక గెలవడం కోసం 4వేల కోట్ల హామీలు ఇచ్చే బదులు, ఆ 4వేల కోట్లు ఫీజు రీ ఎంబర్స్మెంట్ కోసం - రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చేందుకు ఖర్చు చేయాలనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అట్లాగే నక్కల గండి రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, జిల్లాల్లో నిజాయితీగా పనిచేసే అధికారులను - అధికార పార్టీ నాయకులు బెదిరించడం మానుకోవాలని హితవు పలికారు. జిల్లాల్లో నిజాయితీగా పనిచేసే అధికారులకు బిఎస్పీ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందన్నారు. ఇ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దాస్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష ముదిరాజ్, కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య, కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ధన్నారం బాలు, కల్వకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు నర్సింహ్మ, బిజీనాపల్లి మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్, నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షులు మధు, నాయకులు శేషు, లక్ష్మణ్, కూసునూరి మధు తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల మీర్జా గూడ వద్ద రోడ్డు ప్రమాదం లో 21 ప్రాణాలు కోల్పోవడం విచారకరం -

## బిజెపి రాజేంద్ర నగర్ నియోజకవర్గం

ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): చేవెళ్ల నియోజకవర్గం లోని మీర్జాగూడ వద్ద టిప్పర్, బస్సు డీ కొట్టిన ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధ కరమని బిజెపి రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, మైలార్దే వ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని ఓ పత్రిక ప్రకటన లో ప్రచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతున్నానన్నారు . ఈ ప్రమాదంపై ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో విచారణ ప్రారంభించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నానన్నారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలకు రెండు లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ప్రకటించిందన్నారు. . ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి)కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం మాదగోని వెంకటయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని పంజుగుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దారముని గణేష్, మాజీ వార్డు సభ్యులు ఖాజా, ఇప్ప సాయిబాబు, పెద్దరాజు, చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, సురేందర్, మేస్త్రి శ్రీను,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరం

వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నా

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని,ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషయం కల్వకుర్తి శాసనస భ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విన్నవించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది, ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు

## రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలం సోమగూడెం గ్రామంలో రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేసినట్లు కాసిపేట్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ రోడ్డు భద్రతా కమిటీని ఏర్పాటు చేసి,సోమగూడెం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి,రోడ్డు భద్రతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి సిబ్బంది,గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మీర్జాగూడ టిప్పర్ బస్సు ప్రమాదం దురదృష్టకరం

వికారాబాద్ బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి



లోకల్ గైడ్,తెలంగాణ వికారాబాద్ జిల్లా :రంగారెడ్డి జిల్లా చేవెళ్లమండలం మీర్జాగూడ వద్ద చోటుచేసుకున్న ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు మృతి చెందడం తీవ్ర విషాదం కలిగించింది. ఈ ఘటన వికారాబాద్ బీజేపీ మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి సోమవారం 6:40 లకు ఈ ఘటనను ఆయన దురదృష్టకరమైనదిగా పేర్కొంటూ, ఒక టిప్పర్ లారీ నుండి కంకర బస్సుపై పడిపోవడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. అమాయకుల ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమైన విషయం, అని అన్నారు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.అలాగే గాయపడిన క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు జన సమితి మద్దతు



హైదరాబాద్ నవంబర్ 3 బీ (లోకల్ గైడ్ ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం కోదండరాం తెలిపారు. షేక్ పేట ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓయూ కాలనీలో రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ,అజారుద్దీన్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ జన సమితి మద్దతు కోరారని అందులో భాగంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. తెలంగాణ జన సమితి పార్టీ కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యక్షంగా ఎన్నికలలో ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు పలకాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన ఘనత కోదండరాంకు ఉందని అన్నారు. ఈరోజు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నరసయ్య, జూబ్లీహిల్స్ ఇన్చార్జి హనుమంతు గౌడ్, పార్టీ రాష్ట్ర నాయకులు నిజ్జల రమేష్ ముదిరాజ్, సలీం పాషా, ఆంజనేయులు, దేశపాక శ్రీనివాస్, దారా సత్యం, తుల్జా రెడ్డి, ఆకుల శ్రీనివాస్, హనుమంతు రెడ్డి, జస్వంత్ కుమార్, రవికాంత్,సురేష్, రసూల్, ఇస్మాయిల్ ,లక్ష్మణ్, జహీర్, శేఖర్, ,ఆకుల శ్రీనివాస్, సుధాకర్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు



## బస్సును ఢీకొట్టినా టిప్పర్

- ప్రమాదమై ముంచుకొస్తున్న మృత్యువులు

- క్షణాల్లోనే గాలిల్లో కలిసిపోతున్న ప్రాణాలు

వికారాబాద్ బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి



లోకల్ గైడ్,తెలంగాణ వికారాబాద్ జిల్లా :రంగారెడ్డి జిల్లా చేవెళ్లమండలం మీర్జాగూడ వద్ద చోటుచేసుకున్న ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు మృతి చెందడం తీవ్ర విషాదం కలిగించింది. ఈ ఘటన వికారాబాద్ బీజేపీ మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి సోమవారం 6:40 లకు ఈ ఘటనను ఆయన దురదృష్టకరమైనదిగా పేర్కొంటూ, ఒక టిప్పర్ లారీ నుండి కంకర బస్సుపై పడిపోవడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. అమాయకుల ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమైన విషయం, అని అన్నారు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.అలాగే గాయపడిన క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.



## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు

### రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి)తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి ఇటీవల కాలంలో వృద్ధాప్య తో మరణించడం జరిగింది. హైదరాబాద్ కోకాపేట్ లోని వారి నివాసంలో హరీష్ రావు ని పరామర్శించి ,వారి తండ్రి చిత్రపటానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కరాటే రాజు, సర్పంచ్ ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,తది తరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### ఇన్ముల్ నర్వలో బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వలో శివారులోని ప్రొపరేటర్ షేక్ హనీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత ఆటలు ఆడటం వలన శరీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని, ఆటల్లో గెలవటం కంటే గెలుపు కోసం చేసే ప్రయత్నం గొప్పదని,క్రీడల్లో పరాజయం ఉండచ్చు కానీ క్రీడాస్ఫూర్తితో ఉండడన్నారు,యువత క్రీడలలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎమ్మె ల్యే శ్రీలత సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండె కృష్ణయ్య యాదవ్, మాజీ సర్పంచ్ మిట్ట నాయక్, మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి, నాయకులు గోపాల్ నాయక్, శ్రీరాములు యాదవ్, ఇంద్రసేనారెడ్డి, శ్రీను, గౌడు రవి, రషీద్ ఖాన్, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎం హాస్పిటల్ నూతన సూపరింటెండెంట్ను మర్యాదపూర్వకంగా కలిసిన జూడ నాయకులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్:)వరంగల్ ఇటీవల ఎంజిఎం ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి. హరీష్ చంద్రారెడ్డిని సోమవారం జూడా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్హరీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీజీ వైద్య విద్యార్థులు డాక్టర్లు ఆయేషా, మదన్,సాయికృష్ణ,బిందు, స్వరూప్ తదితరులు,హౌస్ సర్జన్ల డాక్టర్లు నవదీప్, జ్యోత్స్న,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం జిల్లా, లోకల్ గైడ్:-తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చిన్నాన్న తుంబూరు ఉమామహేశ్వర రెడ్డి రెండు రోజుల క్రితం దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో చనిపోగా వారి స్వగ్రామమైన సత్తుపల్లి నారాయణపురం వెళ్లి వారి. కుమారుడైన తుంబూరు తిరుమలరెడ్డి ని కలిసి పరామర్శించి ఉమామహేశ్వర రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తిరుమలయపాలెం మండలం మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్.ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఉన్నారు

## రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### - ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్‌బీ 21మంది మృతి



చేవెళ్ల లోకల్ తెలంగాణ,నవంబర్ 3:రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది.చేవెళ్ల మండలం ఖమీర్గాగూడ గేట్ సమీపంలో కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ, తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో 21మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా,పలువురు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం తీవ్రతకు టిప్పర్‌లోని కంకర రాళ్లు మొత్తం బస్సుపై పడిపోయి, బస్సులో ఉన్న ప్రయాణికులు రాళ్ల కింద చిక్కుకుపోయారు.కొందరు ఊపిరాడక మృతిచెందగా, మరికొందరిని క్షతగాత్రులుగా బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.రాళ్ల కింద ఇరుక్కుపోయిన వారిని బయటకు తీయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.తాండూర్ నుంచి హైదరాబాద్ వైపు సుమారు 70 మంది ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ బస్సు,ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీతో ఢీ కొట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన వారిలో విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారు. ఆదివారం సెలవు కావడంతో తమ స్వగ్రామాలకు వెళ్లి, సోమవారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది.చేవెళ్ల%-%వికారాబాద్ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గాయపడిన వారిని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉన్న కొందరిని హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## ఎంపీడీవో సేవలు

### ప్రతి పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

### జూలూరుపాడు మాల మహానాడు సభ్యులు.



జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పోరేటి అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాలాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన జూలూరుపాడు మండలం మాల మహానాడు కమిటీ సభ్యులు బుడి పూడి ప్రభాకర్ మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామపంచాయతీ ప్రజలు మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తో పాటు ఇల్లంగి తిరుపతిరావు పోతురాజు రామారావు పాల్గొన్నారు

# ఎస్?ఎల్?బీసీ టన్నెల్?ను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరుతాం..

### ప్రపంచంలోనే ఎక్కడా లేని టన్నెల్? టెక్నాలజీతో పనుల నిర్వహణ

### టన్నెల్? పూర్తయితే 30 టీఎంసీలతో 3 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు, నల్గొండ జిల్లాలో 30 లక్షల మందికి త్రాగునీరు,

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్? రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: శ్రీశైలం లెఫ్ట్? బ్యాంక్? కెనాల్? ప్రాజెక్టు (ఎస్?ఎల్?బీసీ)లో సొరంగ మార్గంలో పనులను ఎలాంటి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరుతాయని ఈ విషయంలో ప్రపంచంలోనే అత్యాధునిక టన్నెల్? టెక్నాలజీతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్? రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లిలో హెలీ మాగ్నెటిక్ సర్వేకు సంబంధించిన సర్వే హెలికాప్టర్?తో పాటు... అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న వివరాలు, అందుకు సంబంధించిన పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్? కుమార్? రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పరిశీలించారు. దీంతో పాటు టన్నెల్?లో చేపట్టబోయే పనులకు సంబంధించి వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎల్బీసీ టన్నెల్? తవ్వకం



పనుల పునరుద్ధరణలో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వే వివరాలను ముఖ్యమంత్రి, మంత్రుల బృందంకు సవివరింగా సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సర్వే నేషనల్ జియోఫిజికల్ ఇన్స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని...హెలికాప్టర్?కు ప్రత్యేకంగా అమర్చిన ట్రాన్స్‌మీటర్‌తో సర్వే నిర్వహించడం జరుగుతుందని అధికారులు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి మాట్లాడుతూ... ఎస్?ఎల్?బీసీ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించడానికి వచ్చిన ఉత్తమ్? కుమార్? రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ ,బాలు నాయక్, ఆర్మీ అధికారులు, సబ్ వే ఆఫ్? ఇండియా అధికారులు ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మంది కి తాగునీరు నల్గొండ జిల్లాకు అందించాలని ప్రారంభించారని తెలిపారు. అప్పట్లో ప్రారంభించిన పనులు నిలిచిపోగా... తిరిగి 2004 అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్? రెడ్డి హయాంలో ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. ఈ విషయంలో టన్నెల్? %-%వన్? 44 కిలోమీటర్లు, టన్నెల్?%-%2 మూడు కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. అప్పట్లో ఇది టైగర్? రిజర్వు ఫారెస్టు అని...పులులను సంరక్షించి వాటికి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా పూర్తి చేయాలని అప్పట్లోనే నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి వివరించారు. టన్నెల్? బోర్? నిర్మాణం భారతదేశంలోనే మొదటిసారిగా ఎస్?ఎల్?బీసీ టన్నెల్? పనులకు వినియోగించడం జరుగుతుందన్నారు. అప్పట్లో పది కిలోమీటర్ల టన్నెల్?ను సైతం అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్? రావు పూర్తి చేయాలేదని... ఈ విషయంలో కేసీఆర్?, హరీష్? రావులు ఈ ప్రాజెక్టును పక్కన బెట్టారని... అందుకు కారణం వారికి రావాల్సిన పర్సెంటేజీ రాదని చేయలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. ఈ విషయంలో అప్పటి సీఎం చంద్రశేఖర్? రావు కుటిల నీతితో వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ టన్నెల్?ను ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 44 టన్నెల్? ఎక్కడా లేదని... ఈ టన్నెల్? పూర్తయితే 30 టీఎంసీల నీటితో 3 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందించడం ఎంతో వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ టన్నెల్? ప్రస్తుతం రూ.4,600 కోట్లతో పూర్తయ్యేందుకు చర్యలు రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు పూర్తి చేసుకోకపోవడం వల్ల నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి వంటి పనులు ఏ ఒక్కటి కూడా అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్? రావు చేయలేదని... లక్షా ఎనభై ఆరు వేల రూపాయల్లో కాంట్రాక్టర్లకు పనులు పూర్తి కాకుండానే చెల్లించారని వివరించారు. రాయలసీమ లిఫ్ట్? పేరుతో నీటిని తరలించుకుపోతున్నారని...అప్పట్లో కేసీఆర్?, హరీశ్ రావులు వెళ్ళి నీటిని తీసుకెళ్ళమని సంతకాలు పెట్టి వచ్చారని 299 టీఎంసీలకు ఒప్పుకున్నట్లు ట్రిబ్యునల్?లో అడగడానికి వీల్లేదని తెలిపారని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో ట్రిబ్యునల్?లో వాదనలు వినిపిస్తున్నామని...ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే ఆంధ్రప్రదేశ్?కు అలుసుగా మారిందని ఈ విషయంలో కేసీఆర్? సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీరు తీసుకెళ్ళే టన్నెల్? ఎక్కడా లేదని తెలిపారు. ఈ పనులు చేపట్టిన క్రమంలో ఎనిమిది మంది చనిపోయారని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిపుణులైన ఆర్మీ అధికారులను డిప్యూటేషన్?పై తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం 9.8 కిలోమీటర్లు టన్నెల్ పనులు కావాల్సి ఉంది వీటిని మంత్రి వర్గంలో ఆమోదించడం జరిగిందన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి హరీశ్? రావు చిల్లరమాటలు మానేయాలని... ఇప్పటికైనా హరీశ్? రావు మారాలన్నారు. ఈ ప్రాంతం నుంచి తనతో పాటు మంత్రులు అధికారంలో ఉండి కూడా ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. టన్నెల్? లోపల చేసే పని క్రిటికల్ సిట్యూయేషన్? నేపథ్యంలో అందరితో సర్వేలు చేస్తున్నామన్నారు. అటవీ ప్రాంతంలో టన్నెల్? చేయడం ఎంతో ఇబ్బంది అయినప్పటికీ తప్పకుండా పూర్తి చేసి తీరుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి స్పష్టమైన హామీనిచ్చారు. అలాగే గిరిజనులకు న్యాయం చేసి వారికి నష్టం జరగకుండా ఆదుకుంటామని అన్ని తండాల వారికి డిసెంబరు 31వ తేదీలోగా సమస్యలను పరిష్కరించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇక్కడ పుట్టిన వారే ఇప్పుడు పూర్తి చేయనట్లయితే ఎప్పటికీ కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఈ టన్నెల్? పూర్తి చేయడానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా పూర్తి చేయడంతో పాటు అందరి సహకారం తీసుకుంటామన్నారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి ఎంతో శ్రమపడ్డారని తెలిపారు. టన్నెల్? బోర్డు ఏరియల్? సర్వేలో పూర్తి వివరాలు తెలియడం జరుగుతుందని.. ఈ సర్వేతో టన్నెల్? తవ్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుస్తాయని తెలిపారు. అలాగే గతంలో తెలంగాణలో తప్పులు జరిగిన వాటిని అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వం, కేసీఆర్ సరిదిద్దలేదన్నారు. ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో తిరిగి సమీక్షిస్తానని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి మాట్లాడుతూ... ఈ పనులు 20 సంవత్సరాల నుంచి కొనసాగుతున్నా గత ఐదేళ్ళ క్రితం నుంచి ప్రారంభమయ్యాయి. అందరి దృఢ సంకల్పంతో రెండేళ్ళలో ఎస్?ఎల్?బీసీ టన్నెల్? పూర్తి చేయాలని ముందుకెళ్తున్నాం. ఈ టన్నెల్? పూర్తయితే శ్రీశైలం ప్రాజెక్టు కంటే ఎక్కువగా నీరు వచ్చి ఇబ్బందులు లేకుండా ఉంటుంది. అలాగే గతంలో ఎస్?ఎల్?బీసీ పనుల్లో ఎనిమిది మందిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యాధునికమైన హెలిబోన్? ఎలక్ట్రిక్? టెక్నాలజీ ద్వారా 44 కిలోమీటర్ల వరకు హెలికాప్టర్? ద్వారానే జరుగుతుంది. భారత ఏరియల్? ఎలక్ట్రికల్? మ్యాగ్నెటిక్ సర్వే ఎక్కడా నిర్వహించలేదు. ఇక్కడే ప్రథమం... అడ్వాన్స్?డ్? టెక్నాలజీతో తిరిగి ఎస్?ఎల్?బీసీ టన్నెల్? పనులు పూర్తి చేయడం జరుగుతుంది. ఈ సర్వేకు టన్నెల్? కొలాప్స్? అయిన సమయంలో భారతదేశంలోనే టన్నెలింగ్? మెథడ్?లో ఎక్కువ నైపుణ్యం ఉన్న వారిని ఎంచుకొని భారత సైన్యానికి ఇంజనీరింగ్? చీఫ్? అయిన జనరల్? హరిపాల్? సింగ్?, ఇండియన్? ఆర్మీ ఆఫీసర్? ... ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచిన వారిని తెలంగాణకు డిప్యూటేషన్?పై తీసుకొని ఈ పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి వివరించారు. బీఆర్?ఎస్? హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్నో కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం వచ్చిన తర్వాత తానే ఎస్?ఎల్?బీసీ టన్నెల్? ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాను ఫ్లోరైడ్? నుంచి కాపాడాలని ఎన్నోసార్లు మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎస్?ఎల్?బీసీ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అడగకుండానే ఈ ప్రాజెక్టుకు ఎంత ఖర్చయినా పూర్తి చేయాలని సంకల్పించారని ఇది ఆనందకరమన్నారు. మూడు లక్షల ఎకరాలతో పాటు... ఫ్లోరైడ్? లేకుండా చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రులు ఎన్టీఆర్?, అంజయ్యలు సైతం ఈ విషయం గురించి పట్టించుకొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి చేసిన ఈ కార్యక్రమం వల్ల ... తాను ఇరిగేషన్? మంత్రిగా ఉండటం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. వికారాబాద్? నుంచి ప్రారంభమయ్యే మూసీనది మంచిగా చేసేందుకు కూడా ఖర్చుకు వెనకాడకుండా ప్రభుత్వం పని చేస్తుందని ఈ విషయంలో జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్? నీటికి సంబంధించి ఈ మధ్యలో కురిసిన భారీ వర్షాలకు నల్లమల్ల అడవిలోని నక్కలమండలి రిజర్వాయర్?లో మల్లాపాడు తండా, కేత్యా తండాలో ఆర్? అండ్? ఆర్? ప్యాకేజీ చేపట్టాలని సభలో ముఖ్యమంత్రిని కోరారు. అదే సమయంలో వర్షాల వల్ల నష్టపోయిన తండావాసులకు నష్టపరిహారం అందించాలని సభలో కోరారు. అనంతరం సర్వే నిర్వహించే ప్రత్యేక హెలీకాప్టర్ ముందు వెళ్ళి సర్వే నిర్వహించగా... ముఖ్యమంత్రి, మంత్రుల బృందం మరో హెలీకాప్టర్?లో సర్వే హెలీకాప్టర్? వెంట వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డి ఐ జి చౌహాన్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఖచ్చితత్వం ఎస్ ఎల్ బి సి పూర్తికి మార్గనిర్దేశం చేస్తుంది, ఉత్తమ్ చెప్పారు

**44 కి.మీ టన్నెల్ పనులను వేగవంతం చేసేందుకు హెలికాప్టర్ ద్వారా నడిచే ప్లస్ విద్యుదయస్కాంత సర్వేను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**నీటిపారుదల మంత్రి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ యొక్క శాస్త్రీయ ఇంజనీరింగ్ వివరాలను వివరిస్తారు**



హైదరాబాద్, నవంబర్ 3:(లోకల్ గైడ్ ప్రతినిధి) శ్రీశైలం ఎడమ గట్టు కెనాల్ టన్నెల్-1 (ఎస్ఎల్బిసి) ప్రాజెక్టు కోసం హెలికాప్టర్‌తో నడిచే విటిఇఎమ్ ప్లస్ విద్యుదయస్కాంత సర్వే ప్రారంభించడంతో తెలంగాణ సైన్స్ ఆధారిత నీటిపారుదల నిర్వహణలో కొత్త దశకు చేరుకుందని నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండేళ్లలోగా మిగిలిన పనులను సురక్షితంగా పూర్తి చేసి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని లక్షలాది మందికి నీటిని అందించేందుకు ఈ సర్వే ద్వారా భూగర్భంలోని కచ్చితమైన సమాచారాన్ని అందజేస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి ఎసోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నెవారిపల్లిలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి రేవంత్‌రెడ్డి సర్వేను లాంఛనంగా ప్రారంభించారు. దశాబ్దాల నాటి ప్రాజెక్టును పూర్తి చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ కృతనిశ్చయాన్ని సూచిస్తూ ముఖ్యమంత్రి స్వయంగా మొదటి సోపానాన్ని పరిశీలించి, గాలి నుండి ఆపరేషన్‌ను సమీక్షించారు.ఎస్ఎల్బిసి ప్రాజెక్టు పరిధిని వివరిస్తూ, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 3 లక్షల ఎకరాలకు సాగునీరు, దాదాపు 30 లక్షల మందికి తాగునీరు అందించేందుకు రూపకల్పన చేసినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్ట్ 1983లో మంజూరు చేయబడింది 2004-05లో రూ. 2,000 కోట్ల అంచనా వ్యయంతో భౌతిక పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కొనసాగుతున్న పనులకు మంజూరైన మొత్తం రూ.4 వేల కోట్లకు చేరుకుందని తెలిపారు.ఈ సొరంగం 42 కిలోమీటర్ల మేర విస్తరించి ఉందని, ఫిబ్రవరి 2025లో కుప్పకూలిన తర్వాత 9.8 కిలోమీటర్లు అసంపూర్తిగా ఉండిపోయాయని ఆయన వివరించారు. "ఈ సర్వే పునరుద్ధరించిన శాస్త్రీయ విధానానికి నాంది పలికిందిఖచ్చితమైన జియోలాజికల్ మ్యాపింగ్‌తో, పెండింగ్‌లో ఉన్న పనులను రెండేళ్లలో సురక్షితంగా సకాలంలో పూర్తి చేస్తామని మేము నిర్ధారిస్తాము, "అని ఆయన చెప్పారు.నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జిఆర్ఐ)చే నిర్వహించబడుతున్న ఈ సర్వేలో కెనడియన్-నిర్మిత ప్లస్ వ్యవస్థ 1,000 మీటర్ల లోతు వరకు ఉన్న భౌగోళిక పరిస్థితులను పసిగట్టగలదని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. హెలికాప్టర్ కింద 100%-%150 అడుగుల వరకు సస్పెండ్ చేయబడిన ఒక పెద్ద ట్రాన్స్‌మిటర్ లూప్ భూమిలోకి విద్యుదయస్కాంత పప్పులను విడుదల చేస్తుంది, అయితే సెన్సార్లు రాతి నిర్మాణం, నీటి ప్రవాహం ఖనిజ కూర్పులో వైవిధ్యాలను బహిర్గతం చేసే ప్రతిబింబాలను రికార్డ్ చేస్తాయి."ఫాల్ట్ జోన్‌లు, షీర్ ప్లేన్‌లు భూగర్భ జలాల పాకెట్‌లను అధిక ఖచ్చితత్వంతో గుర్తించడానికి డేటా మమ్మల్ని అనుమతిస్తుంది" అని మంత్రి చెప్పారు. మొత్తం 44-కిలోమీటర్ల అలైన్‌మెంట్‌లో నేరుగా, సమాంతర మార్గాల్లో విమానాలు నిర్వహించబడుతున్నాయి ధృవీకరణ అవసరమైతే ప్రతి పరుగు పునరావృతమవుతుంది. మూడు రోజుల సర్వే వివరణాత్మక 3 రెసిస్టివిటీ మరియు వాహకత మ్యాప్‌లను రూపొందిస్తుంది, ఇది సొరంగం అమరిక, ఉపబల డ్రైనేజీ ప్రణాళికలో ఇంజనీర్‌లకు మార్గనిర్దేశం చేస్తుంది. ఎస్ ఎల్ బి సి కారిడార్ యొక్క త్రీ-డైమెన్షనల్ జియోలాజికల్ మోడల్‌ను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఎన్ జి ఆర్ ఐశాస్త్రవేత్తలు హైదరాబాద్‌లోని ఫీల్డ్ డేటాను ప్రాసెస్ చేస్తారని ఆయన తెలిపారు. "వైమానిక ఖచ్చితత్వం శాస్త్రీయ విశ్లేషణల కలయిక భూగర్భ పరిస్థితుల యొక్క పూర్తి చిత్రాన్ని ఇస్తుంది భవిష్యత్ టన్నెలింగ్ యొక్క భద్రతకు హామీ ఇస్తుంది" అని ఆయన వివరించారు.ఒకసారి పనిచేస్తే, ఎస్ ఎల్ బి సి టన్నెల్ గురుత్వాకర్షణ ప్రవాహ వ్యవస్థ ద్వారా శ్రీశైలం జలాశయం నుండి ఏటా 30 టీఎంసీల నీటిని తీసుకుంటుంది. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్ర ప్రదేశ్ తన వాటాను తీసుకునే స్థాయి కంటే దిగువ స్థాయి నుండి నీటిని లాగడం ద్వారా తెలంగాణకు ఎస్ ఎల్ బి సిసొరంగం ఒక పెద్ద వరం. "ఈ వ్యవస్థ ఎం ఆర్ పి ప్రాజెక్ట్ కింద ఇప్పుడు ఉపయోగించిన అధిక-ధర లిఫ్ట్-ఇరిగేషన్ ఏర్పాట్లను శాశ్వతంగా భర్తీ చేస్తుంది, దీని వలన రాష్ట్రానికి ప్రతి సంవత్సరం దాదాపు 500 కోట్ల రూపాయల విద్యుత్ ఖర్చులు ఆదా అవుతాయి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. సొరంగం పూర్తయితే పంపులు, లిఫ్టులు అవసరం లేకుండా సహజంగానే తెలంగాణకు నీరు చేరుతుంది.సాంకేతిక పర్యవేక్షణను మెరుగుపరచడానికి, ప్రభుత్వం ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుండి సీనియర్ ఇంజనీర్లను నియమించింది. రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ఆర్మీ మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ హర్పాల్ సింగ్ సలహాదారుగా నియమితులయ్యారు మరియు బ్రహ్మపుత్ర నది కింద మరియు రోహతంగ్ పాస్ వద్ద ప్రధాన టన్నెలింగ్ ప్రాజెక్టులను పర్యవేక్షించిన కల్నల్ పరీక్షిత్ మెహ్రా అమలును పర్యవేక్షించడానికి నియమించబడ్డారు."క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులను నిర్వహించడంలో వారి అనుభవం తెలంగాణ నీటిపారుదల రంగంలో ప్రపంచ ఉత్తమ విధానాలను అనుసరించేలా చేస్తుంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎస్ ఎల్ బి సిటన్నెల్-1, ఇంటర్మీడియట్ యాక్సెస్ లేకుండా రెండు చివరల నుండి నడపబడుతోంది, ఇది ఆసియాలో అత్యంత క్లిష్టమైన భూగర్భ నీటిపారుదల సొరంగాలలో ఒకటి. ప్లస్ సర్వే రాళ్ల బలం మరియు సంభావ్య నీటి ప్రవాహాలపై ఖచ్చితమైన రీడింగ్‌లను అందిస్తుందని కల్నల్ మెహ్రా చెప్పారు. "మిడిల్ యాక్సెస్ లేకుండా 44 కిలోమీటర్ల ట్విన్-ఎండ్ డ్రైవ్ కోసం, భద్రత సామర్థ్యానికి ఈ ఖచ్చితత్వం చాలా ముఖ్యమైనది" అని అతను చెప్పాడు.ఎన్ జి ఆర్ ఐడైరెక్టర్ డాప్రకాష్ గార్ని ఇన్స్టిట్యూట్ యొక్క డేటా భూగర్భజల నిర్వహణ ఖనిజ అన్వేషణలో కూడా సహాయపడుతుందని, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్‌కు మించి స్థిరమైన అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.కల్నల్విమానాలను నడుపుతున్న పైలట్ నహల్ మాట్లాడుతూ, విమానం 250 అడుగుల ఎత్తులో ఉందని, సెన్సార్ లూప్ దాదాపు 120 అడుగుల దిగువన ఎగురుతుందని చెప్పారు. "శాస్త్రజ్ఞులు నిజ-సమయ రీడింగులను పర్యవేక్షిస్తున్నప్పుడు మేము స్థిరమైన వేగం సరళ అమరికను నిర్వహిస్తాము" అని ఆయన వివరించారు.ఎస్ఎల్బిసిని పూర్తి చేయడంపై ప్రభుత్వం మళ్లీ దృష్టి సారించడం తెలంగాణకు సరైన కృష్ణా నది వాటాను కాపాడుకునే విస్తృత వ్యూహంలో భాగమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. "గతంలో గత ప్రభుత్వాలు 811 టీఎంసీల్లో 512 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు వదులుకుని తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు మాత్రమే ఇచ్చాయిఅసమతుల్యత అంతం కావాలి, "అని అతను చెప్పాడు.మహబూబ్‌నగర్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నల్గొండ మంత్రులు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో సహా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రత్యేక బాధ్యత వహించాలని ఆయన ఉద్ఘాటించారు. "మేము ఇప్పుడు దానిని పూర్తి చేయలేకపోతే, అవకాశం ఎప్పటికీ కోల్పోవచ్చు. ప్రతి అడ్డంకి ఉన్నప్పటికీ ఈ ప్రాజెక్టు అందించడానికి మేము నిశ్చయించుకున్నాము," అని అతను నొక్కి చెప్పాడు. ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ ఇప్పుడు ఆధునిక సర్వే సాధనాలు, అధునాతన టన్నెలింగ్ సాంకేతికతలు మిలిటరీ-గ్రేడ్ ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని అనుసంధానిస్తుంది. సైన్స్, గవర్నెన్స్ జవాబుదారీతనం పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఎలా కలిసి పని చేయవచ్చనేదానికి ఇది ఒక నమూనా, "అని ఆయన అన్నారు.ఎస్ఎల్బిసి సొరంగం నీటిపారుదలలో స్వావలంబన కోసం తెలంగాణ నిబద్ధతకు చిహ్నంగా నిలుస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, ఇది పూర్తయితే, ఇది 3 లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి మరియు 30 లక్షల మందికి జీవనాధారంగా పనిచేస్తుందని, ఇది దక్షిణ తెలంగాణ గ్రామీణ దృశ్యాన్ని మారుస్తుంది.

## పెద్దమ్మ తల్లి కి దేవాలయం లో ఘనంగా బోనం సమర్పించిన భక్తులు..

### అధ్యక్షుడు శీలం పృధ్విరాజ్... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ పరిధి లోని హసన్ పర్తి గ్రామంలో పెద్దమ్మతల్లి సమేత పెద్దిరాజు స్వామి 5వ కళ్యాణ వార్షికోత్సవాలలో భాగంగా పెద్దమ్మతల్లిఆలయంలో సోమవారం ముదిరాజ్ కుటుంబ సభ్యులు బోనాలు అమ్మ వారికి సమర్పించారని హసన్ పర్తి మత్స్య పారిశ్రామిక సంఘం పెద్దమ్మ తల్లి దేవాలయం అధ్యక్షుడు శీలం పృధ్వి రాజ్ మీడియాకు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు శీలం పృధ్విరాజ్ మాట్లాడుతూ వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వేద పండితుల సమక్షంలో మహిళ భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి దేవాలయం కమిటీ ఉపాధ్యక్షుడు పిట్టల జితేందర్,కార్యదర్శి పెద్దమ్మ శ్రీనివాస్,డైరెక్టర్లు శీలం రాజేందర్,పెద్దమ్మ సుధాకర్,సంగనవేణి వీరేశం, వెంగల రాజ్ కుమార్,శీలం భిక్షపతి,గొనెల ఉపేందర్, శీలం రవి చందర్,పెద్దమ్మ మహేందర్,పిట్టల మునేష్, పిట్టల కుమారస్వామి,ఆలయ ప్రధాన అర్చకులు గొట్టిముక్కల శ్రీనివాస చార్యులు,గ్రామస్తులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదం యజమాని లక్ష్మణ్‌పై కేసు నమోదు..



లోకల్ గైడ్ చేవెళ్ల:రంగారెడ్డి జిల్లాలో జరిగిన చేవెళ్ల బస్సు ప్రమాదంపై దర్యాప్తుతో కీలక అంశాలు బయటకు వస్తున్నాయి. కంకర ఓవర్‌లోడ్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాద సమయంలో టిప్పర్‌లో యజమాని లక్ష్మణ్ స్వయంగా ప్రయాణిస్తున్నట్లు సమాచారం.. వివరాల ప్రకారం, లదారం నుంచి శంకర్‌పల్లి వరకు టిప్పర్‌ను లక్ష్మణ్ స్వయంగా నడిపాడు. అనంతరం శంకర్‌పల్లి నుంచి డ్రైవర్ ఆకాష్ వాహనాన్ని తీసుకున్నాడు. ఢీకొన్న సమయంలో బస్సులో ఉన్న పలువురు ప్రయాణికులు మరణించారు. గాయపడిన లక్ష్మణ్‌ను నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కండక్టర్ రాధ ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు.. ప్రమాదంపై మరిన్ని వివరాలు దర్యాప్తులో వెలుగులోకి రానున్నాయి..

## పౌరహక్కుల సంఘం 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.లక్ష్మణ్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ పౌరహక్కుల సంఘం 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం హన్మకొండ బాలసముద్రం లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. నక్సల్‌బరీ, శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాటాలు, నాటి ఉద్యమాలపై రాజ్యం అణిచివేత, నిర్బంధం, బూటకపు ఎన్‌కౌంటర్లను ఖండిస్తూ, ప్రశ్నిస్తూ 1973లో ఏర్పడిన పౌరహక్కులసంఘం నేటికి 53 సంవత్సరాలుగా అదేస్ఫూర్తితో పని చేస్తుందని గుర్తుచేశారు. మధ్య భారతదేశంలోని ఆదివాసుల అణిచివేతను వ్యతిరేకిద్దామన్నారు. ఆదివాసుల హక్కుల చట్టాలు 1/70, పీసా, అటవీ హక్కుల చట్టాన్ని ఆదివాసీ ప్రాంతాలైన 5వ షెడ్యూల్ ప్రాంతాలలో అమలుపర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో వేల ఎకరాలను అంబానీ, అదానీలను దోచిపెట్టేందుకు సిద్ధమైందని ఆరోపించారు. ప్రతి ఒక్కరు ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకించి, జీవించే హక్కును కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.నారాయణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బి.జయంత్, ప్రధాన కార్యదర్శి బి.సారంగపాణి, పి.రమేశ్‌చందర్, ప్రజాఫంట్ అధ్యక్షులు జనగాం కుమారస్వామి, నాయకురాలు బి.రమాదేవి, కళావతి, డాక్టర్ రాజమౌళి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భార్య చావుకు కారణమైన నిందితుడికి 7 సంవత్సరాల జైలు శిక్ష



గద్వాల, లోకల్ గైడ్ :అదనపుకట్నం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధించి, ఆమె ఆత్మహత్యకు కారణమైన భర్తకు 7 సంవత్సరాల జైలు శిక్ష, 2500 రూపాయాల జరిమాన విధిస్తూ గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ ఎన్. ప్రేమలత సోమవారం తీర్పును వెల్లడించారని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన జూపల్లి జ్యోతి భర్త వెంకట రమణ పెద్ద కూతురు మల్లిక అలియాస్ రమ్యను అలంపూర్ మండలం సింగవరం -1 గ్రామానికి చెందిన చాకలి హరికృష్ణకు 2022 మార్చి 27న ఇచ్చి వివాహం జరిపించారు. కట్నంగా 10 తులాల బంగారం ఇచ్చారు. అదనపు కట్నంగా 2 తులాల బంగారం, 5 లక్షలు తీసుకుని రావాలని శారీరకంగా వేదించడంతో అప్పట్లో పెద్దల సమక్షంలో సర్దిచెప్పి పంపారన్నారు. 2023 మే 19న అర్ధరాత్రి మరోసారి వేదించి కొట్టడంతో 20న నిప్పంటించుకొని ఆత్మహత్య కు పాల్పడిందన్నారు. చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మల్లిక అలియాస్ రమ్య మృతి చెందింది. నా కూతురి చావుకి కారణమైన మా అల్లుడు హరికృష్ణ పై చట్టరీత్య చర్య తీసుకొవాలని మృతురాలి తల్లి అలంపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై మహేందర్ కేసు నమోదు చేయగా అప్పటి డి. ఎస్పీ రంగ స్వామి ఇన్వెస్టిగేషన్ చేసి విచారణ పూర్తి అయ్యాక కోర్టులో చార్జి షీట్ వెయ్యడం జరిగిందన్నారు. కోర్టులో ట్రయల్స్ నడుస్తున్న సమయంలో డి.ఎస్పి వై. మొగిలయ్య పర్యవేక్షణలో, అలంపూర్ సి ఐ రవి బాబు, అలంపూర్ ఎస్సై వెంకట స్వామి సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తిసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను విన్న గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ ఎన్. ప్రేమలత తీర్పును వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## వరద నష్టం పై కాలనీల్లో పూర్తయిన సర్వే ముంపు కాలనీలో నష్ట వివరాలను నమోదు చేసిన సర్వే బృందాలు

### ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ: మొంథా తుఫాన్ తో బారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీలు ముంపునకు గురికాగా నష్టం వివరాల నమోదుకు చేపట్టిన సర్వే మూడో రోజు సోమవారం కొనసాగింది. సోమవారం ఉదయం నుండి హనుమకొండ, కాజీపేట పరిధిలోని వరద ముంపునకు లోనైన పలు కాలనీల్లో సర్వే బృందాలు ఇంటింటా వివరాలు నమోదు చేశారు. వరద కారణంగా





పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారి వివరాలతో పాటు ఇళ్లలోకి వరద నీరు చేరి ఇంట్లోని వస్తువులు, వాహనాలకు కలిగిన నష్టం వివరాలను బాధిత కుటుంబాల నుండి అడిగి సర్వే బృందాలు ఆన్లైన్ యాప్ లో వివరాలను నమోదు చేశారు. సర్వేలో భాగంగా బాధితులకు జరిగిన నష్టానికి సంబంధించిన ఫోటోలను ఆన్లైన్ లో అప్లోడ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన ఆస్తి, ప్రాణ, పంట నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించేందుకు సర్వే బృందాలు కాలనీల్లో వివరాలు నమోదు చేశారు..గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీ, బట్టుపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, కాకతీయ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2 కాలనీలు , రాయపుర, కాపు వాడ, గోకుల్ నగర్, దీన్ దయాల్ నగర్, వీవర్ కాలనీ, కాజీపేట పరిధిలోని నాగేంద్రనగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్ కాలనీ, అఫ్జల్ నగర్, ఇతర కాలనీల్లో వరద ముంపు కారణంగా జరిగిన నష్టం పై సర్వే బృందాలు వివరాలు నమోదు చేశారు. వరదలతో జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయడం ద్వారా బాధిత కుటుంబాలకు పరిహారం మంజూరు కానుంది. సోమవారం సాయంత్రం సర్వే పూర్తయింది.సర్వే ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు భావ్ సింగ్, రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు.

## 80 ఏళ్ల తర్వాత సిరియా అధ్యక్షుడు అమెరికా పర్యటన

దమాస్కస్ : సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ - షరా త్వరలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. దాదాపు 80 ఏళ్ల తర్వాత సిరియా అధ్యక్షులు వైట్ హౌస్ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ విషయాన్ని సిరియా విదేశాంగ మంత్రి అసద్ అల్ - షైబానీ ఆదివారం వెల్లడించారు. అధ్యక్షుడు అహ్మద్ అల్ - షరా పర్యటన బహుశా నవంబర్ 10 తేదీల్లో ఉండొచ్చని సిరియా అమెరికా ప్రత్యేక రాయబారి థామస్ బరాక్ శనివారం తెలిపారు. కాగా, బషర్ అల్- అసద్ ప్రభుత్వ కాలంలో సిరియాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలనే దానిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సిరియా అధ్యక్షుడు చర్చలు జరపనున్నారని ఆ దేశ విదేశాంగ మంత్రి అహ్మద్ అల్ షైబానీ తెలిపారు. గతంలో అల్ - ఖైదా అనే ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న అల్ - నుస్రా ఫ్రంట్ వారసుడైన హయత్ తహ్రీర్ అల్- షామ్ నేతృత్వంలో బషర్ అల్- అసద్ ప్రభుత్వంపై తిరుగుబాటు దాడి చేశారు. దీంతో ఆయన డిసెంబర్ 8న ఆయన పదవీచ్యుతుడయ్యారు. ఆంక్షల చట్టాల వల్ల ఇప్పటికీ ఉగ్రవాదానికి కేంద్రంగా సిరియానే వర్గీకరించబడుతుంది. ఇకపై ఇలాంటి ఆంక్షల చట్టాలు ఉనికిలో ఉంకూడదని.. అటువంటి విధానాలే కొత్త ప్రభుత్వ లక్ష్యమని అహ్మద్ షైబానీ అన్నారు. సిరియాలో చురుకుగా ఉన్న ఉగ్రవాద గ్రూపు ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్)ను ఎదుర్కోవడానికి సిరియా అంతర్జాతీయ మద్దతును కోరుతుందన్నారు. ఉగ్రవాదం ద్వారా ఎంతో నష్టపోయిన సిరియాను మళ్లీ పునర్నిర్మాచాలంటే.. దానికి కావాల్సింది మానవతా సహాయం కంటే.. పెట్టుబడులే ముఖ్యం. సిరియా పునర్నిర్మాణానికి పెట్టుబడుల పైన దృష్టి పెట్టేలా వాషింగ్టన్‌లో చర్చలు జరుగుతాయని అల్ షైబానీ అన్నారు.

## వక్ఫ్ ఆస్తులపై అసదుద్దీన్ పిటిషన్ విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ గడువును పొడిగించాలంటూ ఎఐఎంఐఎం అసదుద్దీన్ ఒవైసీ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. విచారణ తేదీ ప్రకటిస్తామని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బి.ఆర్.గవారు, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. యుమీద్ పోర్టల్ కింద యూజర్ బై వక్ఫ్ తో సహా అన్ని వక్ఫ్ ఆస్తులను తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేయడానికి సమయం పొడిగించాలని కోరుతూ అసదుద్దీన్ సహా పలువురు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ముందస్తు తేదీన విచారించకపోవడంతో అత్యవసరంగా విచారించాలని ఒవైసీ తరపున వాదిస్తున్న న్యాయవాది నిజాం పాషా తెలిపారు. వక్ఫ్ తప్పనిసరి రిజిస్ట్రేషన్ కోసం ఆరునెలల గడువు ముగింపు దశకు చేరుకుందని అన్నారు. ఈ అంశంపై అసదుద్దీన్, ఇతరుల పిటిషన్‌లను అక్టోబర్ 28న విచారణకు ధర్మాసనం ముందుగా జాబితా చేసింది. అయితే వాటిని విచారణకు స్వీకరించలేకపోయింది. కొత్తగా సవరించిన చట్టంలోని 'వక్ఫ్ బై యూజర్' నిబంధనను తొలగించాలని కేంద్రం జారీ చేసిన ఆదేశం ప్రాథమికంగా ఏకపక్షం కాదని, కానీ వక్ఫ్ భూములను అక్రమంగా ప్రభుత్వాలు స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని పిటిషన్ పేర్కొంది. సవరించిన చట్టంలోని వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ఆరునెలల గడువు ఇచ్చారని, తీర్పు వెలువడే సమయానికి ఐదు నెలలు గడిచాయని, ఇప్పుడు ఒక్క నెల మాత్రమే మిగిలి వుందని న్యాయవాది నిజాం పాషా పేర్కొన్నారు. అన్ని వక్ఫ్ ఆస్తులను జియో-ట్యాగింగ్, డిజిటల్ జాబితాను రూపొందించడానికి జూన్ 6న కేంద్రం ఏకీకృత వక్ఫ్ నిర్వహణ,సాధికారత,సామర్థ్యం మరియు అభివృది (ఉమీద్) చట్టం కేంద్ర పోర్టల్‌ను ప్రారంభించింది. ఉమీద్ పోర్టల్ ఆదేశం ప్రకారం, భారతదేశవ్యాప్తంగా నమోదైన అన్ని వక్ఫ్ ఆస్తుల వివరాలను ఆరునెలల్లోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి వుంది.

## నైతిక- మానవ కేంద్రీకృత ఎఐ కోసం భారత్ ప్రయత్నిస్తోంది

న్యూఢిల్లీ : నైతిక, మానవ-కేంద్రీకృత కృత్రిమ మేధస్సు (ఎఐ) కోసం ప్రపంచ చట్రాన్ని రూపొందించడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ఇఎస్‌టిఐసి) 2025ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సమాజంలోని ప్రతి వర్గానికి ఎఐ అందుబాటులోకి, ప్రయోజనకరంగా ఉండేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కాగా, నేడు ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ని ఇప్పుడు అంతటా ఉపయోగిస్తున్నారు. రిటైల్ నుండి లాజిస్టిక్స్ వరకు కస్టమర్ సేవ నుండి పిల్లల హోం వర్క్ వరకు ఇలా అన్నిచోట్లా ఉపయోగిస్తున్నారు. అందువల్ల ఎఐని సమాజంలోని ప్రతి వర్గానికి ఉపయోగకరంగా మేము కృషి చేస్తున్నాము. ఇండియా ఎఐ మిషన్ కోసం పదివేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టాం. 2026 ఫిబ్రవరిలో గ్లోబల్ ఎఐ సమ్మిట్‌ను భారత్ నిర్వహిస్తోంది. అప్పుడు సమ్మిళిత, నైతిక, మానవ కేంద్రీకృత ఎఐ కోసం భారత్ కీలక ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పుడు కూడా ఆవిధమైన ప్రయత్నాలను భారత్ చేస్తోంది. ఈ విధమైన ప్రయత్నాలు రాబోయే ఎఐ గవర్నెన్స్‌కు ముందడుగు. ఎఐ ద్వారా రూపొందించే కొత్త కొత్త ఆవిష్కరణలతోపాటు, వాటి భద్రతకు సంబంధించిన వాటిని అభివృద్ధి చేసుకోవడం వంటివి లక్ష్యాలుగా ఉండాలి అని ఆయన సలహానిచ్చారు. గత దశాబ్దకాలంగా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో మహిలలు భాగస్వామ్యం పెరిగింది. మనం భారత అంతరిక్షం గురించి మాట్లాడుకునేటప్పుడు భారతీయ మహిళా శాస్త్రవేత్తల గురించి తప్పక ప్రస్తావిస్తాము. పేటెంట్ దాఖలులో దశాబ్దం క్రితం ఈ రంగంలో ఏటా మహిళల సంఖ్య వంద కంటే తక్కువగా ఉండేది. ఇప్పుడు అది ఏటా 5,000లకు పైగా చేరుకుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మెడిసిన్ (ఎస్‌టిఇఎం) విద్యలో మహిళల వాటా దాదాపు 43 శాతంగా ఉంది. ఇది ప్రపంచ సగటు కంటే ఎక్కువ అని మోడీ నొక్కి చెప్పారు. భారతదేశంలో అమ్మాయిలు శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నారా? అని ఒక అభివృద్ధి చెందిన సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి నన్ను అడిగారు. ఈ ప్రశ్నకు భారత్ మహిళా శాస్త్రవేత్తల సంఖ్య గురించి చెప్పగానే.. ఆయన ఆశ్చర్యపోయారు. ఇదీ భారతదేశ పుత్రికలు సాధించిన విజయం అని మోడీ గర్వంగా చెప్పారు.

## చేవెళ్ల ప్రమాదం - మృతుల కుంటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మరణించారు. మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతులకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. చేవెళ్ల బస్సు ప్రమాదంలో 19 మంది చనిపోయారని చెప్పారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారని తెలిపారు. మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాల అప్పగింతకు అధికారులను కేటాయించామని వివరించారు. ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు.

## బాలికల గురుకుల పాఠశాల లో తల్లితండ్రుల సమావేశం

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల వంగర లో జరిగిన తల్లితండ్రుల సమావేశం లో గౌరవ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొని తల్లితండ్రులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాల ల అభివృద్ధి కి, విద్యార్థుల ప్రగతి కి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ను నియమించిందని చెప్పారు. విద్యార్థుల శరీరక పెరుగుదలకు మంచి ఆహారాన్ని అందిస్తుందని చెప్పారు. ఇంతమంచి పాఠశాల లో చదువుకోవడం మన అదృష్టం గా భావిస్తూ మంచి లక్ష్యం ను ఏర్పరచుకొని ప్రణాళికయుతంగా చదవాలని చెప్పారు. మంచి చెడు ల విచక్షణ కలిగి తల్లితండ్రుల, ఉపాధ్యాయుల మార్గదర్శనం లో ఆనందకరమైన జీవితాన్ని ఏర్పరచుకొనుటకు ఈ బడి పునాది వేస్తుందని చెప్పారు. మొబైల్ లోని సామాజిక మాద్యమాలకు దూరంగా ఉంటూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని, సకారాత్మక ఆలోచన దృక్పధం ఉండాలని సూచించారు. క్రీడలు, సంగీతం, నృత్యం వంటి సహపాఠ్య అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వాటిలో నైపుణ్యం సాధించాలని సూచించారు. శాస్త్రీయ దృక్పధం కలిగి మూఢవిశ్వాసం వదిలి ఆత్మ విశ్వాసం తో జీవించాలని చెప్పారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల యెడ స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం చూపాలని అన్నారు. మాతృప్రేమ ను చూపిస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడాలని సూచించారు. వారి శారీరక, మానసిక రుగ్మతలు ఏమైనా కనిపిస్తే వెంటనే అందుబాటులో గల ప్రభుత్వ వైద్యులకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమం లో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య , సి ఎం ఓ బద్దం సుదర్శన్ రెడ్డి , ఎం ఈ ఓ సునీత రాణి, ఎస్ ఐ దివ్య , ప్రేరణ దాయక ఉపన్యాసకులు ఆచార్య రవికుమార్ , సైకియాట్రిస్ట్ ప్రహసిత్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భాస్కర్ రెడ్డి తో పాటు తల్లితండ్రులు పాల్గొన్నారు.



## మహిళా కాంగ్రెస్ పార్టీ మీటింగ్ మహమూద్ ఫంక్షన్ హాల్

### యూసఫ్ గూడ ఏ ఐ సి సి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



హైదరాబాద్ నవ నవంబర్ 3 : (లోకల్ గైడ్ ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంత పెద్ద ఎత్తున సమర్థిస్తున్న మహిళలందరికి చాలా ధన్యవాదాలు.తెలంగాణ లో ఎలాంటి ప్రభుత్వం కావాలో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించి వారి అభిప్రాయం తెలియజేసారు.జూబ్లీహిల్స్ లో జరిగే ఎన్నికలు ప్రభుత్వాన్ని బోలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిస్తుంది.తెలంగాణ లో అన్యాయం పెంచి పోషించిన పార్టీ ని ప్రజలు ఇప్పటికే బూస్థాపితం చేసారు.మరొక సారి అలాంటి వారి ఆటలు సాగకుండా మరొక సారి జూబ్లీహిల్స్ లో బుద్ధి చెప్పే సమయం వొచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా ప్రజా శ్రేయస్సుకొరకు కృషి చేస్తుంది. ఇది జగమెరిగిన సత్యం.బడుగు బలహీన వర్గాలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే న్యాయం లభిస్తుంది.ప్రతీ మనిషి సమాన హక్కులతో జీవించాలని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే.రాహుల్ గాంధీ బలం గా ఆకాంక్షిస్తారు.ప్రతీ వర్గం తల ఎత్తుకుని సంఘం లో నడవాలని బలమయిన ఐక్యత గల దేశం రూపు దిద్దుకుని ప్రతీ కుటుంబం సంతోషంగా ఉండాలి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిమా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఏమి చేస్తుందా జగమెరిగిన సత్యం.రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తుంది.ఇంతకు ముందు ప్రభుత్వాలు ఏవి కూడా తినడానికి పనికి వొచ్చే బియ్యన్ని ఇవ్వలేదు అని అందరికి తెలుసు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ వొచ్చాక ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వొచ్చాకనే మహిళా సాధికారత సంఘలలో ప్రతీ మహిళను భాగస్వామ్యం అయ్యేలా కృషి చేస్తున్నాము.మహిళా సాధికారత కొరకు అనేక విధాలా కృషి చేస్తూ వారు ఆర్థికంగా నీలాదొక్కుకునే విధంగా లోన్స్ జారీ చేస్తున్నాము.గత ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రజలను, మహిళలను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వొచ్చాక అందరికి రేషన్ కార్డులు మంజూరు చేసారు.జూబ్లీహిల్స్ మహిళలకు అందరికి ఇప్పటికే సంపూర్ణంగా రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి.జూబ్లీహిల్స్ లో 11 వ తేదీన జరగబోయే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేసి గెలిపించండి.మీకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది.సికింద్రాబాద్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్ ఎల్ ఏ గద్దర్ వెన్నెలపాలకుర్తి ఎమ్ ఎల్ ఏ యాషశ్విని రెడ్డిలి కాంగ్రెస్ పార్టీ కి ఎందుకు ఓటు వేయాలని అడిగితే వారికి చెప్పండి.నెలకు బీద కుటుంబాలకు భారంగా ఉన్న 200 యూనిట్ ల కరెంటు బిల్లు లు కాంగ్రెస్ పార్టీ మాఫీ చేసింది.ఇప్పుడు ఇచ్చే రేషన్ బియ్యం తినడానికి యోగ్యత కలిగి ఉన్నాయి అని చెప్పండి.కేవలం అధికారం కొరకు పాకులాడే కొంతమంది మందికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి చూసి కడుపు మంటగా ఉంది.మహిళలకు మంచి చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుంది.అబద్దాలు, దొంగ మాటలు చెప్పడం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందె వేసిన చేయి.జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్ ఎల్ ఏ గా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కి ఓటు వేసి గెలిపించండి.నవీన్ యాదవ్ గురించి జూబ్లీహిల్స్ లో ఎవరిని అడిగిన చెబుతారూర్ధానికుడు, ఎప్పుడు అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడే వారు ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. ఇది ప్రజలు గుర్తించాలి.

## శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఘనంగా కార్తీక దీపోత్సవం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): శ్రీ భద్రకాళి దేవస్థానంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీయుత కమీషనర్, దేవాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు దేవాలయములో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. భద్రేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా కూచిపూడి నృత్యం మరియు కర్ణాటక సంగీతం ఏర్పాటు చేయబడ్డాయి. అనంతరం దేవాలయమును సందర్శించిన నారీమణులకు వాయినములు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈవో అండ్ కమిషనర్ రాముల సునీత, సూపర్డెంట్ క్రాంతి కుమార్, సిబ్బంది తో పాటు భక్తులు మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ

మంగళవారం - 04 - నవంబర్ - 2025

# మన అమ్మాయిల మహాద్భుతం

## మహిళల వన్డే ప్రపంచ కప్ విజేత భారత్

### తొలిసారి టైటిల్ సాధించిన టీమిండియా

### ఫైనల్లో 52 పరుగులతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం

### సత్తా చాటిన షఫాలీ వర్మ, దీప్తి శర్మ

మన అతివల ఆట అంబరాన్ని తాకింది... ఆకాశమంత అంచనాలతో బరిలోకి దిగిన భారత బృందం వాటిని అందుకొని అందనంత ఎత్తులో నిలిచింది... గతంలో రెండుసార్లు అందినట్లుగా అంది చేజారిన వన్డే వరల్డ్ కప్‌ను ఎట్టకేలకు మూడో ప్రయత్నంలో ముద్దాడింది... ఆఖరి సమరంలో అద్భుత ప్రదర్శనను కనబర్చిన మన అమ్మాయిలు విశ్వ విజేతలుగా శిఖరానికి చేరారు... ఒకరు కాదు, ఇద్దరు కాదు, ముగ్గురు కాదు... సమష్టిగా చెలరేగిన టీమిండియా ప్రపంచ కప్‌ను సగర్వంగా ఎత్తుకుంది. ఈ ప్రపంచకప్ గెలుపు సాధారణమైంది కాదు. మన మహిళల క్రికెట్‌ను మరింత పెద్ద స్థాయికి చేర్చే పునాదిరాయి. పురుషుల క్రికెట్‌లో 1983 వరల్డ్ కప్ గెలుపునకు సమానంగా మన అమ్మాయిల జట్టు రాత మార్చే అరుదైన ఘట్టం. దాదాపు 40 వేల మంది ప్రేక్షకులతో మైదానం నీలి సముద్రంగా మారిపోగా... ఆసక్తిగా సాగిన ఫైనల్లో బ్యాటింగ్‌లో షఫాలీ వర్మ, దీప్తి శర్మ, స్మృతి మంధాన భారీ స్కోరుకు బాటలు వేసి ప్రత్యర్థికి సవాల్ విసరగా... బౌలింగ్‌లోనూ దీప్తి, షఫాలీ సత్తా చాటి విజయానికి బాటలు పరిచారు. అభిమానులు అండగా నిలుస్తూ మైదానాన్ని హోరెత్తిస్తుండగా... 46వ ఓవర్ మూడో బంతికి డిక్లెర్క్ షాట్ కొట్టగా, కవర్స్‌లో కెప్టెన్హర్మన్‌ప్రీత్ క్యాచ్ అందుకొని విజయధ్వానం చేయడం టోర్నీకి లభించిన సరైన ముగింపు.

ముంబై: భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్‌ను గెలుచుకొని విశ్వ విజేతగా నిలిచింది. టీమిండియా ఈ టైటిల్ సాధించడం ఇదే మొదటిసారి. ఆదివారం డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో భారత్ 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్ రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. షఫాలీ వర్మ (78 బంతుల్లో 87బీ 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58 బంతుల్లో 58బీ 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు సాధించగా...స్మృతి మంధాన (58 బంతుల్లో 45బీ 8 ఫోర్లు) రాణించింది. షఫాలీ, స్మృతి తొలి వికెట్‌కు 106 బంతుల్లో 104 పరుగులు జోడించారు. అనంతరం దక్షిణాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్లారా వోల్‌వార్ట్ (98 బంతుల్లో 101బీ 11 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే సెంచరీతో ఒంటరి పోరాటం చేసింది. దీప్తి శర్మ (5/39) ఐదు వికెట్లతో ప్రత్యర్థిని కుప్పకూల్చగా, షఫాలీ 2 వికెట్లతో కీలక పాత్ర పోషించింది. 'ప్లేయర్ ఆఫ్ ద ఫైనల్ మ్యాచ్' పురస్కారం షఫాలీ వర్మకు... 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డు దీప్తి శర్మకు లభించాయి.

### భారీ ఓపెనింగ్ భాగస్వామ్యం...

టోర్నీలో గత మ్యాచ్‌లతో పోలిస్తే ఈసారి భారత్‌కు మరింత మెరుగైన ఆరంభం లభించింది. సెమీస్‌లో విఫలమైన షఫాలీ ధాటిగా మొదలు పెట్టగా, స్మృతి కూడా కొన్ని చక్కటి షాట్లు ఆడింది. కాప్ వేసిన మొదటి ఓవర్ మెయిడిన్‌గా ముగిసినా... తర్వాత భారత బ్యాటర్లిద్దరూ జోరు ప్రదర్శించారు. 10 ఓవర్లు ముగిసేసరికి ఇద్దరూ చెరో 5 ఫోర్లు బాదగా, స్కోరు 64 పరుగులకు చేరింది. ఈ ప్రపంచకప్‌లో భారత్‌కు ఇదే అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరు. 17.2 ఓవర్లలో స్కోరు 100కు చేరగా, ఆ తర్వాత ట్రయాన్ తొలి ఓవర్లోనే స్మృతిని అవుట్ చేయడంతో ఈ భాగస్వామ్యానికి తెర పడింది. 49 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న అనంతరం షఫాలీ మరింత వేగంగా ఆడే ప్రయత్నం చేసింది. అయితే సెంచరీకి చేరువవుతున్న దశలో అలసటతో ఇబ్బంది పడిన ఆమె వికెట్ సమర్పించుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (37 బంతుల్లో 24బీ 1 ఫోర్), హర్మన్‌ప్రీత్ కౌర్ (29 బంతుల్లో 20బీ 2 ఫోర్లు) విఫలమయ్యారు. ముఖ్యంగా ఎంలాబా చక్కటి బంతితో హర్మన్‌ను బౌల్డ్ చేయడంతో సఫారీలకు పైచేయి సాధించే అవకాశం దక్కింది. దీప్తి భారీ షాట్లకంటే సింగిల్స్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టగా, అమన్‌జోత్ (14 బంతుల్లో 12బీ 1 ఫోర్) విఫలమైంది. అయితే రిచా ఘోష్ (24 బంతుల్లో 34బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజ్‌లో ఉన్నంత సేపు తనదైన శైలిలో దూకుడుగా ఆడటంతో జట్టు చెప్పుకోదగ్గ స్కోరు సాధించగలిగింది.







### కెప్టెన్ మినహా..

ఛేదనను వోల్‌వార్ట్, బ్రిట్స్ (35 బంతుల్లో 23బీ 2 ఫోర్లు, 1 సిక్స్) ఎలాంటి సాహసాలకు పోకుండా జాగ్రత్తగా ప్రారంభించారు. పవర్‌ప్లే ముగిసేసరికి జట్టు 52 పరుగులు చేసింది. అయితే 10వ ఓవర్లో అనవసరపు సింగిల్‌కు ప్రయత్నించిన బ్రిట్స్‌ను అమన్‌జోత్ డైరెక్ట్ త్రోతో రనౌట్ చేయడంతో జట్టు వికెట్ల పతనం మొదలైంది. అనెక్ బాష్‌ను (0) తన తొలి ఓవర్లోనే అవుట్ చేసి శ్రీచరణి మళ్లీ దెబ్బ తీసింది. 21వ ఓవర్లో పార్ట్‌టైమర్ షఫాలీని బౌలింగ్‌కు దించడం భారత్‌కు కలిసొచ్చింది. 9 పరుగుల వ్యవధిలో లూస్ (31 బంతుల్లో 25బీ 4 ఫోర్లు), కాప్ (4)లను షఫాలీ అవుట్ చేసింది. ఒకవైపు వోల్‌వార్ట్ పోరాడుతున్నా...మరో ఎండ్‌లో వరుసగా వికెట్లు పడ్డాయి. డెర్క్‌సెన్ (37 బంతుల్లో 35బీ 1 ఫోర్, 2 సిక్స్‌లు) కొద్ది సేపు సహకరించినా లాభం లేకపోయింది. 96 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న అనంతరం వోల్‌వార్ట్ వెనుదిరగడంతో సఫారీ ఓటమి లాంఛనమే అయింది.

### మన చరణి బంగారం...

ప్రపంచకప్‌కు ముందు 9 వన్డేలు ఆడి ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ అమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి ప్రపంచకప్‌లో చోటు దక్కించుకోగలిగింది. ప్రపంచకప్‌లో ప్రతీ మ్యాచ్‌లో సత్తా చాటింది. కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల చరణి తన లెఫ్టార్మ్ స్పిన్నర్‌తో ప్రత్యర్థులందరినీ కట్టి పడేసింది. తొలి సారి ఆడిన ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన జట్టులో సభ్యురాలిగా ఘనతను సొంతం చేసుకుంది. ఈ టోర్నీలో 9 మ్యాచ్‌లలో 27.64 సగటుతో ఆమె 14 వికెట్లు పడగొట్టి భారత్ తరఫున రెండో అత్యుత్తమ బౌలర్‌గా నిలిచింది. ఐదుకంటే తక్కువ ఎకానమీ (4.96)తో ఆమె పరుగులు ఇచ్చింది. హైదరాబాద్‌కే చెందిన అరుంధతి రెడ్డి కూడా భారత విశ్వవిజేత జట్టులో సభ్యురాలిగా ఉంది.

### షఫాలీ సూపర్....

'నన్ను దేవుడు ఒక ప్రత్యేక పని కోసమే ఇక్కడికి పంపించినట్లున్నాడు'... ఫైనల్ తర్వాత షఫాలీ వర్మ వ్యాఖ్య ఇది. నిజంగానే అనుకోకుండా కలిసి వచ్చిన అదృష్టంతో జట్టులోకి వచ్చిన ఆమె తాను అరుదైన ఘనతను నమోదు చేసి చూపించింది. ప్రతీక రావల్‌తో హడావిడిగా షఫాలీని సెమీస్‌కు ముందు టీమ్‌లోకి చేర్చారు. సెమీస్‌లో విఫలమైనా... ఫైనల్లో చెలరేగి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచి షఫాలీ తానేమిటో ప్రపంచానికి చూపించింది. బ్యాటింగ్‌తో మాత్రమే కాకుండా బౌలింగ్‌లో కూడా 2 కీలక వికెట్లు ఆమె ఫైనల్ ఫలితాన్ని శాసించింది. గతంలో అండర్-19 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యురాలైన షఫాలీ ఇప్పుడు సీనియర్ ప్రపంచకప్‌లోనూ భాగమైంది. వికెట్ కీపర్ రిచా ఘోష్‌కు కూడా అండర్%-%19 తర్వాత ఇది రెండో ప్రపంచ కప్ విజయం కావడం విశేషం.

### ఆ ముగ్గురు...

2017లో ఇంగ్లండ్ చేతిలో ఫైనల్లో అనూహ్య ఓటమి భారత ఆటగాళ్లకు వేదనను మిగిల్చింది. నాటి జట్టులో సభ్యులైన హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ ఇప్పుడు ఎట్టకేలకు విశ్వవిజేతలుగా నిలిచారు. ఈ ముగ్గురూ తమదైన ప్రత్యేకతలతో ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసుకున్నారు. హర్మన్ కెప్టెన్‌గా చరిత్రను సృష్టించగా...స్మృతి టాప్ స్కోరర్‌గా, దీప్తి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడం వారి ఆటకు ఘనమైన గుర్తింపు అనడంలో సందేహం లేదు. 4 మహిళల వన్డే వరల్డ్‌కప్ టైటిల్ నెగ్గిన నాలుగో జట్టుగా భారత్ నిలిచింది. ఆస్ట్రేలియా ఏడుసార్లు (1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022), ఇంగ్లండ్ నాలుగుసార్లు (1973, 1993, 2009, 2017), న్యూజిలాండ్ (2000), భారత్ (2025) ఒక్కోసారి విజేతగా నిలిచాయి. 4 ఆతిథ్య దేశం హోదాలో వన్డే వరల్డ్‌కప్ టైటిల్ గెలిచిన నాలుగో జట్టు భారత్. గతంలో ఇంగ్లండ్ (1973, 1993, 2017), ఆస్ట్రేలియా (1988), న్యూజిలాండ్ (2000) ఈ ఘనత సాధించాయి. 571 ఒకే ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా దక్షిణాఫ్రికా కెప్టెన్ వోల్‌వార్ట్ నిలిచింది. ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ (2022లో 509 పరుగులు) పేరిట ఉన్న రికార్డును వోల్‌వార్ట్ బద్దలు కొట్టింది. 22 ఒకే ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా దీప్తి శర్మ (9 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు) గుర్తింపు పొందింది. నీతూ డేవిడ్ (2005లో 20 వికెట్లు), శుభాంగి కులకర్ణి (1982లో 20 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును దీప్తి శర్మ సవరించింది.

### స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: స్మృతి (సి) జాఫ్తా (బి) ట్రయాన్ 45బీ షఫాలీ (సి) లూస్ (బి) ఖాకా 87బీ జెమీమా (సి) వోల్‌వార్ట్ (బి) ఖాకా 24బీ హర్మన్‌ప్రీత్ (బి) ఎంలాబా 20బీ దీప్తి శర్మ (రనౌట్) 58బీ అమన్‌జోత్ (సి అండ్ బి) డిక్లెర్క్ 12బీ రిచా (సి) డెర్క్‌సెన్ (బి) ఖాకా 34బీ రాధ (నాటౌట్) 3బీ ఎక్స్‌ట్రాలు 15బీ మొత్తం (50 ఓవర్లలో 7 వికెట్లకు) 298. వికెట్ల పతనం: 1-104, 2-166, 3-171, 4-223, 5-245, 6-292, 7-298. బౌలింగ్: కాప్ 10-1-59-0, ఖాకా 9-0-58-3, ఎంలాబా 10-0-47-1, డిక్లెర్క్ 9-0-52-1, లూస్ 5-0-34-0, ట్రయాన్ 7-0-46-1.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: వోల్‌వార్ట్ (సి) అమన్‌జోత్ (బి) దీప్తి 101బీ బ్రిట్స్ (రనౌట్) 23బీ బాష్ (ఎల్బీ) (బి) శ్రీచరణి 0బీ లూస్ (సి అండ్ బి) షఫాలీ 25బీ కాప్ (సి) రిచా (బి) 4బీ జాఫ్తా (సి) రాధ (బి) దీప్తి 16బీ డెర్క్‌సెన్ (బి) దీప్తి 35బీ ట్రయాన్ (ఎల్బీ) (బి) దీప్తి 9బీ డిక్లెర్క్ (సి) హర్మన్ (బి) దీప్తి 18బీ ఖాకా (రనౌట్) 1బీ ఎంలాబా (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 14బీ మొత్తం (45.3 ఓవర్లలో ఆలౌట్) 246. వికెట్ల పతనం: 1-51, 2-62, 3-114, 4-123, 5-148, 6-209, 7-220, 8-221, 9-246, 10-246. బౌలింగ్: రేణుక 8-0-28-0, క్రాంతి 3-0-16-0, అమన్‌జోత్ 4-0-34-0, దీప్తి 9.3-0-39-5, శ్రీచరణి 9-0-48-1, రాధ 5-0-45-%0, షఫాలీ 7-0-36-2.

# క్యాన్సర్ అంతానికి నాంది..

## సార్వజనీన వ్యూహాన్ని సిద్ధం చేసిన ఫ్లోరిడా వర్సిటీ పరిశోధకులు!




న్యూఢిల్లీ : క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన అభివృద్ధి ఎంత జరుగుతున్నప్పటికీ, ఏటా లక్షలాది కొత్త కేసులు నమోదవుతున్నాయి. శాస్త్రవేత్తలు ఓ సార్వజనీన వ్యూహం కోసం ప్రయత్నిస్తున్నారు. ఫ్లోరిడా విశ్వవిద్యాలయ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం భరోసానిచ్చే అవకాశం కనిపిస్తున్నది. పరిశోధకులు డాక్టర్ ఎలియాస్ సాయౌర్, డాక్టర్ దువానే మిషెల్ నిర్వహించిన అధ్యయనంలో, ఒక కణితి రకాన్ని లక్ష్యంగా చేసుకోకుండా మెసెంజర్ ఆర్ఎన్ఏ ను ఏ విధంగా నియంత్రించాలో తెలుసుకున్నారు. ఇది ఒరిజినల్ ట్యూమర్ సైట్‌కు అతీతంగా విస్తరిస్తుంది. ఎలుకలపై చేసిన ప్రయోగాలను బట్టి రోగ నిరోధక వ్యవస్థ కొత్త ట్యూమర్ స్పెసిఫిక్ మార్కర్స్‌ను చికిత్స కొనసాగుతున్న కొద్దీ సమగ్రంగా గుర్తించడం నేర్చుకున్నట్లు స్పష్టమవుతున్నది. ఈ విధంగా యాంటీజెన్ రికగ్నిషన్ వ్యాపించడం దీర్ఘకాలంలో క్యాన్సర్ నియంత్రణకు చాలా ముఖ్యం. కణుతులు చికిత్సను నిరోధించడానికి జన్యుపరమైన పరివర్తనలు ఒకటే కారణం కాదని, లోపించిన డ్యామేజ్-రెస్పాన్స్ సిగ్నల్‌కు కూడా సంబంధం ఉంటుందని వెల్లడైంది. దీనిని ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ పునరుద్ధరించగలదని తెలిసింది. ప్రారంభంలో కణాల నుంచి ప్రొటీన్లు విడుదలయ్యే ఇంటర్‌ఫెరాన్ చర్యలను పునరుద్ధరించడం ద్వారా, రోగనిరోధక చెక్‌పాయింట్ డ్రగ్స్ అంతకుముందు పైకి కనిపించకుండా దాక్కున్న క్యాన్సర్ సెల్స్‌ను చూసి, దాడి చేయడంలో మెరుగ్గా పని చేస్తాయి. ప్రతి రకం క్యాన్సర్‌కు ప్రత్యేకంగా వ్యాక్సిన్‌ను డిజైన్ చేయవలసిన అవసరం లేకుండా అన్నీ క్యాన్సర్లకు ఉపయోగపడే విధంగా జనరలైజ్డ్ ఎంఆర్ఎన్ఏ ఫార్ములేషన్‌ను స్టాండర్డ్ ఇమ్యునోథెరపీస్‌కు జోడించవచ్చునని పరిశోధకులు చెప్పారు.

# ఉచితంగా ఏఐ సర్వీసులు ఇస్తే లాభమేంటి?

భారతదేశ సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో ఉచితంగా ఏఐ (కృత్రిమ మేధస్సు) సేవలు అందుబాటులో ఉండటం అనేది రెండు వైపులా పదునున్న కత్తితో సమానమని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఇది వినియోగదారులకు, సాంకేతిక అభివృద్ధికి గొప్ప అవకాశాలను అందిస్తుంది. మరోవైపు, దేశీయ జనరేటివ్ ఏఐ ఆవిష్కరణ, స్థానిక డెవలపర్‌ల దీర్ఘకాలిక పోటీతత్వానికి ఇది తీవ్రమైన సవాళ్లను సృష్టిస్తుంది.



### ఉచిత ఏఐ సర్వీసులు

ఖర్చు లేకుండా ఏఐ సాధనాలను ఉపయోగించే అవకాశం లభించడం వల్ల సామాన్య ప్రజలకు కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. చిన్న వ్యాపారాలు, విద్యార్థులు, కంటెంట్ సృష్టికర్తలు తమ పనులను మెరుగుపరచుకోవడానికి, సృజనాత్మకతను పెంచుకోవడానికి దీనిని ఉపయోగించుకుంటున్నారు. ఉచిత ప్లాట్‌ఫామ్‌లు విద్యార్థులకు, ఔత్సాహిక డెవలపర్‌లకు ఏఐ మోడల్‌లతో ప్రయోగాలు చేయడానికి, నేర్చుకోవడానికి, కొత్త పరిష్కారాలను ఆవిష్కరించడానికి ఒక పరీక్షా వేదికలా పనిచేస్తున్నాయి. ఉదాహరణకు, ఉచిత జనరేటివ్ ఏఐ టూల్స్ ద్వారా నివేదికలు రాయడం, ఈమెయిల్‌లకు సమాధానాలు ఇవ్వడం లేదా కోడింగ్‌లో సహాయం పొందడం వంటివి పనిలో వేగం, సామర్థ్యాన్ని పెంచుతాయి.

### లాభాలు ఉన్నప్పటికీ..

ఉచిత సేవలను ఉపయోగించేటప్పుడు వినియోగదారులు తమ వ్యక్తిగత, వృత్తిపరమైన డేటాను ఆయా కంపెనీలకు తెలియకుండానే ఏఐకి ఇస్తున్నారు. ఈ డేటాను ఏఐ మోడల్ శిక్షణకు లేదా ఇతర వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించవచ్చు. ఉచిత సంస్కరణలు తరచుగా పరిమిత ఫీచర్‌లు, తక్కువ వేగాన్ని కలిగి ఉంటాయి. క్లిష్టమైన పనులకు లేదా మెరుగైన ఫలితాల కోసం వినియోగదారులు తరచుగా పెయిడ్ (చెల్లింపు) సేవలకు మారవలసి వస్తుంది. ఉచితంగా లభించే కొన్ని ఏఐ మోడళ్లు ట్రెయినింగ్ డేటాలోని అంశాలను కూడా యూజర్లకు అందించే అవకాశం ఉంది. దీని వల్ల వినియోగదారులు తప్పుడు ఫలితాలను పొందవచ్చు.

### కంపెనీలపై ప్రభావం

భారతదేశంలో కొత్తగా జనరేటివ్ ఏఐ మోడళ్లను లేదా ఉత్పత్తులను సృష్టిస్తున్న స్థానిక స్టార్టప్‌లు, డెవలపర్‌లకు ఇది సవాలుగా మారవచ్చు. గ్లోబల్ టెక్ దిగ్గజాలు (ఉదాహరణకు మైక్రోసాఫ్ట్, గూగుల్) తమ ఏఐ సేవలను ఉచితంగా లేదా చాలా తక్కువ ధరకు అందించినప్పుడు స్థానిక స్టార్టప్‌లు తమ సర్వీసులకు ధర నిర్ణయించలేవు. అధిక పెట్టుబడి, వనరులు, మెరుగైన మోడళ్లను కలిగి ఉన్న అంతర్జాతీయ సంస్థలతో పోటీపడటం అసాధ్యం. కొత్త కంపెనీ ఉత్పత్తుల ద్వారా లాభాలు సంపాదించడం కష్టమని పెట్టుబడిదారులు గ్రహించినప్పుడు స్థానిక ఏఐ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడం తగ్గిపోతుంది. లాభదాయకత లేకపోవడం వల్ల స్థానిక కంపెనీలు ఆర్ అండ్ డీపై తగినంత పెట్టుబడి పెట్టలేక దేశీయ ఆవిష్కరణకు, ప్రపంచ స్థాయి ఏఐ మోడళ్లను నిర్మించడానికి ఆటంకం ఏర్పడుతుంది.

### ఏఐ సేవలు వాడేటప్పుడు యూజర్లు అనుసరించాల్సినవి..

ఉచిత ఏఐ సాధనాలు తరచుగా వినియోగదారుల డేటాను శిక్షణ కోసం లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగిస్తాయి. కాబట్టి బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సున్నితమైన వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమాచారం వంటి అత్యంత గోప్యమైన డేటాను ఎప్పుడూ ఏఐ సిస్టమ్‌లలో నమోదు చేయకూడదు. ఏఐ సేవలను ఉపయోగించే ముందు ఆ టూల్స్ డేటా వినియోగ విధానాలు తెలుసుకోవాలి. వారు మీ డేటాను ఎలా నిల్వ చేస్తారు, ఎక్కడ ఉపయోగిస్తారు, ఎవరితో పంచుకుంటారు అనే దానిపై అవగాహన కలిగి ఉండాలి. కీలకమైన నిర్ణయాలు తీసుకునే ముందు లేదా ముఖ్యమైన పత్రాల్లో ఈ సమాచారాన్ని ఉపయోగించే ముందు ఏఐ డేటాను విశ్వసనీయ మూలాల ద్వారా ధ్రువీకరించాలి.




Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\